


# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక




సంపుటి: 4 సంచిక: 318, పేజీలు - 08
గురువారం, ఏప్రిల్ 10, 2025 వెల: 5 రూ/.
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

## అమెరికా సుంకాల పెంపునకు చైనా కౌంటర్ అటాక్



2లో..

## ఎంఎంటీఎస్ బోగీల్లో సీసీ కెమెరాలు

- మహిళల రక్షణ కోసం కీలక నిర్ణయం

2లో..



# తెలంగాణలో బీజేపీని అడుగుపెట్టనివ్వం

### - ఏఐసీసీ ప్లీనరీలో సీఎం రేవంత్

- బీజేపీని బ్రిటీష్ వాళ్లను తరిమినట్లు తరిమికొట్టాలి
- బీజేపీకి వ్యతిరేకంగా పోరాడేందుకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సిద్ధంగా ఉండాలని పిలుపు
- గాంధీజీ ఆలోచనలకు అనుగుణంగా దేశాన్ని ముందుకు తీసుకెళతామన్న రేవంత్ రెడ్డి



**అహ్మదాబాద్ / హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో బీజేపీని ఎట్టిపరిస్థితుల్లోనూ అడుగుపెట్టనివ్వబోమని సీఎం రేవంత్ రెడ్డి కీలక కామెంట్స్ చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ మతాల మధ్య చిచ్చు పెడుతున్నారని తీవ్ర స్థాయిలో ఫైరయ్యారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్ వేదికగా ఏఐసీసీ ప్లీనరీ సమావేశం జరుగుతోంది. రెండో రోజు సమావేశంలో ప్రసగించిన సీఎం రేవంత్ ఏఐసీసీ అగ్రనేతల సమక్షంలో రెచ్చిపోయారు. బీజేపీ, ప్రధాని మోదీపై సంచలన కామెంట్స్ చేశారు. కులాలు, మతాల మధ్య ప్రధాని చిచ్చుపెడుతున్నారని ఆరోపించారు. దేశాన్ని విభజించాలని ప్రధాని మోదీ చూస్తున్నారని విమర్శించారు. తెలంగాణలో కులగణన చేసి తమ అగ్రనేత రాహుల్ గాంధీకి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నట్లు చెప్పారు. దేశమంతా కులగణన చేపట్టాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చిన అతి తక్కువ కాలంలోనే రైతులకు రుణమాఫీ చేసినట్లు వెల్లడించారు. మోడీ, బీజేపీ నేతలు గాడ్సే సిద్ధాంతాన్ని ప్రోత్సహిస్తున్నారని సంచలన కామెంట్స్ చేశారు. గాంధీ విధానాలకు వ్యతిరేకంగా మోదీ

2లో..

## వక్ఫ్ చట్టాన్ని అస్సలే అమలు చేయను

### - మీ ఆస్తుల్ని నేను కాపాడతానన్న దీదీ



**కోల్కతా** (ప్రశ్న న్యూస్) దేశవ్యాప్తంగా సంచలనం రేపిన వక్ఫ్ సవరణ బిల్లు చట్టంగా మారిన విషయం అందరికీ తెలిసిందే. ఏప్రిల్ 8వ తేదీ మంగళ వారం రోజు నుంచే ఈ చట్టాన్ని అమల్లోకి తీసుకురాబోతున్నట్లు కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ కూడా విడుదల చేసింది. దీంతో దేశంలోని కొన్ని రాష్ట్రాల్లోని ప్రజలు నిరసన వ్యక్తం చేస్తున్నారు. వక్ఫ్ చట్టాన్ని అమలు చేయడానికి వీళ్లేదని చెబుతున్నారు. పశ్చిమ బెంగాల్ ప్రజలు సైతం దీన్ని వ్యతిరేకిస్తుండగా ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ షాకింగ్ కామెంట్లు చేశారు. ముస్లిం ప్రజల ఆస్తులను కాపాడతానంటూనే రాష్ట్రంలో వక్ఫ్ చట్టాన్ని అమలు చేయబోనని వెల్లడించారు. లోక్‌సభలో సుదీర్ఘ చర్చ తర్వాత ఏప్రిల్ 3వ తేదీన వక్ఫ్ సవరణ బిల్లు-2025కి ఆమోదం లభించింది. ముఖ్యంగా లోక్‌సభలో 288 మంది సభ్యులు అనుకూలంగా ఓటు వేయగా 232 మంది వ్యతిరేకంగా ఓటు

2లో..

## పన్ను ఎగవేతలకు ఏఐతో చెక్ పెట్టండి

### - ఆదాయార్జన శాఖలకు చంద్రబాబు సూచనలు



**అమరావతి (ప్రశ్న న్యూస్)** రాష్ట్రంలో సంక్షేమం-అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేలా సొంతంగా ఆదాయం పెంచుకునేలా, పన్నుల వసూళ్లు పెరిగేలా ఆదాయార్జన శాఖలన్నీ పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. మరిన్ని ఆదాయ మార్గాలను వెతకడంతో పాటు, ఎక్కడ ఆదాయం తక్కువగా నమోదవుతుందో దానికి గల కారణాలను వెతికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. పన్నుల చెల్లింపుల దగ్గర నుంచి రశీదులు, నోటీసులు జారీ ప్రక్రియ అంతా ఆన్‌లైన్‌లో జరగాలని చెప్పారు. బుధవారం సచివాలయంలో ఆదాయార్జన శాఖల అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు.

### పన్నుఎగవేతలు ఉండకూడదు

మున్సిపల్ శాఖ ఇచ్చిన ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ల ద్వారా రాష్ట్రంలో వెయ్యి మందికి పైగా బిల్డర్లు అసలు రిజిస్టర్ కాలేదని ఏఐ గుర్తించింది. అయితే, తప్పనిసరిగా జీఎస్టీ రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికే ప్రభుత్వం ఎటువంటి ఆమోదాలైనా తెలపాలని ముఖ్యమంత్రి

2లో..

## మ్యాగ్జిమమ్ ట్యాక్సేషన్, మినిమమ్ రిలీఫ్

### - కేంద్రంపై కేటీఆర్ ఆగ్రహం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, గ్యాస్ ధరల పెంపు నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఇంధన ధరల పెరుగుదల సామాన్య ప్రజల జీవనాన్ని దుర్భరం చేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పాకిస్థాన్ వంటి దేశాలతో పోలిస్తే మన దేశంలోనే పెట్రోల్ ధరలు అధికంగా ఉండటం శోచనీయమని అన్నారు. ఈ మేరకు కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరీకి కేటీఆర్ లేఖ రాశారు. అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు తగ్గుముఖం పట్టినప్పటికీ, కేంద్ర ప్రభుత్వం పెట్రోల్ ధరలను తగ్గించకపోవడం విమర్శలకు తావిస్తోందని అన్నారు. కేంద్రం విధిస్తోన్న సెస్సుల కారణంగా రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. 'మినిమం గవర్నమెంట్, మ్యాగ్జిమమ్ గవర్నెన్స్' అనేది కేవలం నినాదంగా మిగిలిపోయిందని, 'మ్యాగ్జిమమ్ ట్యాక్సేషన్, మినిమమ్ రిలీఫ్' అన్న చందంగా కేంద్ర

2లో..

## నల్లాలకు మోటార్లు బిగిస్తే జరిమానా, కనెక్షన్ కట్

### - హైదరాబాద్ జలమండలి కీలక నిర్ణయం

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** భాగ్యనగరం జలమండలి కీలక నిర్ణయం తీసుకుంది. తాగునీటి సరఫరా నల్లాలకు మోటార్లు బిగిస్తే రూ. 5 వేలు జరిమానా విధిస్తామని, మోటార్‌ను సీజ్ చేయడంతో పాటు నల్లా నీటి కనెక్షన్‌ను కూడా రద్దు చేస్తామని హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి హెచ్చరించారు. హైదరాబాద్‌లో తాగునీటి సరఫరాపై ఆయన అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఏప్రిల్ 15వ తేదీ నుంచి వాటర్ స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని అధికారులకు

2లో..

## రేవంత్ బిల్లును కేంద్రానికి పంపించారు.. దానిపై చర్యలేవి?

- బీసీ రిజర్వేషన్లను పెంచుతూ బిల్లును పంపించారన్న రాహుల్ గాంధీ
- ఆ బిల్లుపై కేంద్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని విమర్శ
- తెలంగాణలో కులగణన విజయవంతంగా నిర్వహించామన్న రాహుల్ గాంధీ



**అహ్మదాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీల రిజర్వేషన్లను పెంచుతూ కేంద్రానికి బిల్లు పంపించగా, దానిపై కేంద్రం ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శించారు. అహ్మదాబాద్‌లో జరిగిన ఏఐసీసీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, దేశ

2లో..

# తెలుగు రాష్ట్రాలకు కేంద్రం శుభవార్త

- అమరావతి - హైదరాబాద్ గ్రీన్‌ఫీల్డ్ హైవేకు గ్రీన్ సిగ్నల్
- డీపీఆర్ తయారు చేయాలని కేంద్రం ఆదేశాలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలుగు రాష్ట్రాలకు కేంద్రం తీపికబురు చెప్పింది అమరావతి నుంచి హైదరాబాద్‌కు గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ ప్రెస్ హైవేకు గ్రీన్ సిగ్నల్ వచ్చింది. సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) తయారు చేయాలని కేంద్ర రోడ్లు, ఉపరితల రవాణా సత్వర చర్యలను ప్రారంభించాలని కేంద్ర హోంశాఖ ఆదేశించింది. మరికొన్ని సమస్యల పరిష్కారాలకు ఆయా శాఖలకు ఆదేశాలు జారీ చేసింది. అయితే ఈ హైవే అమరావతి నుంచి హైదరాబాద్‌కు ఏ రూట్‌లో ప్లాన్ చేశారన్నది క్లారిటీ లేదు. ప్రస్తుతం అమరావతి నుంచి హైదరాబాద్‌కు రెండు రూట్‌లు ఉన్నాయి. ఒకటి విజయవాడ మీదుగా హైదరాబాద్‌కు రూట్ ఉంటే మరొకటి పల్నాడు జిల్లా మీదుగా హైదరాబాద్‌కు వెళ్లొచ్చు ఈ గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ ప్రెస్ హైవేకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.ఇటీవల కేంద్ర హోంశాఖ ఇరు రాష్ట్రాల అధికారులతో సమావేశం నిర్వహించింది తెలుగు రాష్ట్రాలకు సంబంధించిన అంశాలపై

2లో..

## కుక్క తోకను ఆడిస్తుందా,లేదా తోక కుక్కను ఆడిస్తుందా.?

### - సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్ రావు సెటైర్లు

2లో..



## తెలంగాణలో హైసెక్యూరిటీ నెంబర్ ప్లేట్ తప్పనిసరి

### - రేవంత్ సర్కారు సంచలన నిర్ణయం

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రవాణా శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై రోడ్డుపైకి వచ్చే వాహనాలకు హైసెక్యూరిటీ నెంబర్ ప్లేటు కచ్చితంగా ఉండాలని ఆదేశించింది. సెప్టెంబర్ 30 లోపు అందరూ హెచ్ఎస్ఆర్‌పీకి మారాలని లేకుంటే కేసులు బుక్ అవుతాయని చెప్పింది. బుధవారం జారీ చేసిన ఆదేశాల మేరకు తెలంగాణలోని అన్ని వాహనాలకు ఈ హైసెక్యూరిటీ నెంబర్ ప్లేట్లు ఫిట్ చేయాల్సిందే. 2019 ఏప్రిల్ 1 కంటే ముందు

2లో..




2లో..

## జగన్ క్షమాపణ చెప్పకపోతే న్యాయపోరాటం

### - ఏపీ పోలీసు అధికారుల సంఘం హెచ్చరిక



**అమరావతి (ప్రశ్న న్యూస్)** తాము అధికారంలోకి వచ్చాక పోలీసుల బట్టలూడదీస్తానని జగన్ చేసిన వ్యాఖ్యలపై పోలీసు అధికారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గుడ్డలు ఊడదీయడానికి ఇదేమైనా ఫ్యాషన్ షోనా అని పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు జనకుల శ్రీనివాసరావు ప్రశ్నించారు.

2లో..

## అమెరికా సుంకాల పెంపునకు చైనా కౌంటర్ అటాక్

**న్యూఢిల్లీ** అమెరికా, చైనా దేశాల మధ్య వాణిజ్య యుద్ధం మరింత ముదిరింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రారంభించిన సుంకాల పోరును చైనా అంతే స్థాయిలో ప్రతిఘటిస్తోంది. చైనాపై మరోసారి 50 శాతం అదనపు సుంకాలు విధిస్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. దాంతో చైనాపై అమెరికా సుంకాల మొత్తం 104 శాతానికి చేరుకుంది. అయితే, చైనా కూడా అదే రీతిలో కౌంటర్ ఇచ్చింది. అమెరికా వస్తువులపై ప్రస్తుతం ఉన్న 34 శాతం సుంకాన్ని 84 శాతానికి పెంచుతున్నట్టు చైనా ప్రకటించింది. బెదిరింపులకు లొంగేది లేదని చైనా తేల్చి చెప్పింది. తమ ప్రయోజనాలను పరిరక్షించుకోవడానికి ఎంత దూరమైనా వెళతామని, 50 శాతం సుంకాలు విధిస్తే ప్రతిగా తామూ అంతే స్థాయిలో చర్యలు తీసుకుంటామని చైనా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి లిన్ జియాన్ ప్రకటించారు. టారిఫ్ యుద్ధాలలో ఎవరూ విజేతలుగా నిలవలేరని అన్నారు. అమెరికా మార్చిలో చైనాపై 20 శాతం సుంకాలు విధించింది. గత వారమే ట్రంప్ మరో 34 శాతం పెంచారు. తాజా 50 శాతంతో కలిపి చైనాపై అమెరికా మొత్తం సుంకాలు 104 శాతానికి చేరాయి.

## ఎంఎంటీఎస్ బోగీల్లో సీసీ కెమెరాలు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) గత నెల 22న ఓ యువతిపై ఎంఎంటీఎస్ ట్రైన్‌లో గుర్తు తెలియని యువకుడు అత్యాచారయత్నానికి పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో యువతి రన్నింగ్ ట్రైన్ నుంచి దూకి తీవ్రంగా గాయపడింది. దీంతో ఎంఎంటీఎస్ ట్రైన్లలో మహిళల భద్రతపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎంఎంటీఎస్ ట్రైన్లలో సీసీ కెమెరాలపై రైల్వే పోలీసులు కీలక ప్రకటన చేశారు. హైదరాబాద్ నగరంలోని నాలుగైదు ఎంఎంటీఎస్ ట్రైన్లలోనే సీసీ కెమెరాలు ఉన్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు. మహిళల భద్రత కోసం త్వరలో అన్ని ఎంఎంటీఎస్ రైళ్లలోని మహిళా బోగీల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు. అలాగే ఎంఎంటీఎస్ స్టేషన్లలో కూడా కెమెరాల ఏర్పాటుపై దక్షిణ మధ్య రైల్వే అధికారులు, రైల్వే పోలీసులు పరిశీలిస్తున్నట్లు తెలిపారు.

## తెలంగాణలో బీజేపీని అడుగుపెట్టనివ్వం

పనిచేస్తున్నారని మండిపడ్డారు. ఎట్టి పరిస్థితుల్లో తెలంగాణలో బీజేపీని అడుగుపెట్టనివ్వమని అన్నారు. గతంలో బ్రిటీష్ వాళ్లను దేశం నుంచి తరిమి కొట్టినట్లే బీజేపీని సైతం తరిమి కొట్టాలన్నారు. ఆ రోజులు దగ్గరలోనే ఉన్నాయని హాట్ కామెంట్స్ చేశారు. దేశంలోని గాంధేయవాదులంతా ఏకమై బీజేపీ పని పట్టాలన్నారు. బీజేపీ ఈ దేశానికి ప్రమాదకరమని ఎంత త్వరగా తరిమిస్తే అంత మంచిదని సీఎం రేవంత్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. కాగా, రేవంత్ రెడ్డి కామెంట్స్‌పై మెదక్ బీజేపీ ఎంపీ రఘునందన్ రావు కౌంటర్ ఇచ్చారు. బీజేపీని అడ్డుకోవటానికి రేవంత్ ఎవరని ప్రశ్నించారు. రేవంత్ సొంత జిల్లాతో పాటుగా ఆయన ప్రాతినిథ్యం వహించిన మల్కాజిగిరిలో, ఆయన ఇంఛార్జ్‌గా వ్యవహరించిన చేవేళ్లలో బీజేపీలు ఎంపీలు గెలుపొందినట్లు గుర్తు చేశారు. కామారెడ్డిలో రేవంత్, మాజీ సీఎం కేసీఆర్‌లను బీజేపీ ఓడించిందన్నారు. తెలంగాణలో రేవంత్ రెడ్డే కాంగ్రెస్ చివరి ముఖ్యమంత్రి అన్నారు. తమ పార్టీ ఇప్పటికే తెలంగాణలో అడుగు పెట్టిందని రేవంత్ అడ్డుకునేది ఏం లేదని ఎంపీ రఘునందన్ రావు కౌంటర్ ఇచ్చారు.

## వక్ఫ్ చట్టాన్ని అస్సలే అమలు చేయను

వేశారు. ఇలా లోక్‌సభ నుంచి ఈ బిల్లు రాజ్యసభకు వెళ్లగా ఏప్రిల్ 4వ తేదీన ఓటింగ్ జరిపారు. ఇలా ఈ బిల్లుకు అనుకూలంగా 128 ఓట్లు, వ్యతిరేకంగా 95 ఓట్లు వచ్చాయి. దీంతో రెండు సభల్లోనూ ఈ బిల్లుకు ఆమోదం లభించింది. దీంతో ఈ బిల్లును ఏప్రిల్ 8వ తేదీన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వద్దకు పంపారు. ఆమె వెంటనే ఆమోదం తెలపడంతో ఈ బిల్లు చట్టంగా మారింది. అలా దీన్ని ఏప్రిల్ 8వ తేదీ నుంచే అమలు చేయబోతున్నట్లు కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేష్ విడుదల చేసింది. వక్ఫ్ చట్టం అమల్లోకి రాగా దేశంలోని కొన్ని రాష్ట్రాల ప్రజలు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఈ చట్టాన్ని అస్సలే అమలు చేయకూడదంటూ ర్యాలీలు, ధర్నాలు కొనసాగిస్తున్నారు. ముఖ్యంగా పశ్చిమ బెంగాల్‌లోని అనేక ప్రాంతాల ప్రజలు వక్ఫ్ చట్టాన్ని వ్యతిరేకిస్తున్నారు. ముర్షిదాబాద్‌లో అయితే నిరసనకారులు, పోలీసుల మధ్య గొడవ జరిగి ఆందోళనకర పరిస్థితులు ఏర్పడ్డాయి. అనేక పోలీసు వాహనాలు మంటల్లో దగ్ధం అయ్యాయి. మరోవైపు అదే రాష్ట్రంలోని కోల్‌కతాలో జైన సమాజం ఓ కార్యక్రమాన్ని నిర్వహించింది. దీనికి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ క్రమంలోనే అక్కడి ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ షాకింగ్ కామెంట్లు చేశారు. మైనార్టీ ప్రజలను కాపాడటమే కాకుండా వారి ఆస్తులను సైతం తానే రక్షిస్తానని సీఎం మమతా బెనర్జీ వెల్లడించారు. వక్ఫ్ చట్టం అమలు కారణంగా ప్రజలు బాధ పడుతున్నారని తనకు తెలుసని, పశ్చిమ బెంగాల్‌లో విభజించి పాలించేదేమీ ఉండదని చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రంలో 33 శాతం మంది ముస్లింలు ఉన్నారని వారు శతాబ్దాలుగా ఇక్కడే నివసిస్తున్నారని గుర్తు చేశారు. వారందరినీ కాపాడాల్సిన బాధ్యత సీఎంగా తనపై ఉందని వివరించారు. తనను మైనార్టీ ప్రజలంతా నమ్మాలని రాష్ట్రంలో అస్సలే వక్ఫ్ చట్టాన్ని అమలు చేయనని పేర్కొన్నారు. ఇక్కడ ఉంది దీదీ అని, దీదీ మిమ్మల్ని మీ ఆస్తులను ఎప్పటికీ కాపాడుతుందని ముస్లిం ప్రజలకు చెప్పారు.

## పన్ను ఎగవేతలకు ఏఐతో చెక్ పెట్టండి

అధికారులకు చెప్పారు. పన్ను ఎగవేతదారులను పసిగట్టేందుకు ఏఐని వినియోగించుకోవాలని చెప్పారు. అన్ని ఆదాయార్జన శాఖల్లోనూ ఇదే తరహా ప్రక్రియ అమలు చేసి పకడ్బందీగా పన్ను వసూళ్లు చేయాలన్నారు. టెక్నాలజీని వినియోగించుకోవడం ద్వారా వ్యాపారులకు పన్ను చెల్లింపులు, అనుమతులు వంటివి సులభతరం అవుతున్నాయనే విషయాన్ని వారికి తెలియజేయాలన్నారు. గత ప్రభుత్వంలా వ్యాపారులను వేధించడం కూటమి ప్రభుత్వ విధానం కాదని... వారితో సమన్వయం చేసుకుంటూ నిబంధనల ప్రకారం రావాల్సిన పన్నులన్నీ చెల్లించేలా చూడాలని ముఖ్యమంత్రి అన్నారు. పన్నుచెల్లింపుదారులు, జీఎస్టీ పోర్టల్, ఏపీ రాష్ట్ర డేటా సెంటర్, ఏపీసీటీడీ... ఇలా మొత్తం శాఖల సమాచారాన్ని ఏఐతో అనుసంధానించాలని ముఖ్యమంత్రి చెప్పారు. పన్ను చెల్లింపుదారులకు నోటీసుల జారీకి, గ్రీవెన్స్‌లు స్వీకరించడానికి ఏఐని వినియోగించి ప్రభుత్వ యంత్రాంగంలో మరింతం వేగం పెంచవచ్చని సూచించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించుకున్న రాష్ట్ర సొంత ఆదాయ లక్ష్యం రూ.1,37,412 కోట్లను 100 శాతం ఆర్జించేలా అన్ని శాఖలు కృషి చేయాలని చెప్పారు.

### రాష్ట్ర సొంత ఆదాయంలో 2.2 శాతం వృద్ధి

2023-24 ఆర్థిక సంవత్సరంతో పోల్చుకుంటే 2024-25కి గాను రాష్ట్రానికి సొంతంగా ఆదాయంలో 2.2శాతం వృద్ధి నమోదైంది. రాష్ట్ర ప్రభుత్వానికి పన్నుల రూపంలో వచ్చే ఆదాయంలో వృద్ధి 4.1 శాతం పెరగ్గా, పన్నేతర ఆదాయం మాత్రం ఆశించిన స్థాయిలో లేదు. జీఎస్టీలో 4.9శాతం వృద్ధి, ప్రొఫెషనల్ ట్యాక్స్‌లో 15.2శాతం వృద్ధి, ఎక్సైజ్ ఆదాయంలో 24.3 శాతం వృద్ధి నమోదైంది.

### నూతన ఎక్సైజ్ పాలసీ సక్సెస్

కొత్త ఎక్సైజ్ పాలసీ ప్రకటించిన దగ్గర నుంచి ఆదాయాన్ని పరిశీలిస్తే ప్రభుత్వానికి వచ్చే ఆదాయం గతం కన్నా మెరుగుపడింది. అక్టోబర్ 2024 నుంచి మార్చి 2025 వరకు రూ. 4,330 కోట్ల ఆదాయం రాగా, దాదాపు 33 శాతం ఎక్సైజ్ ఆదాయం పెరిగింది. అలాగే, మున్సిపల్ శాఖలో 2023-24 కంటే 2024-25లో రూ.500 కోట్లకు పైగా ఆదాయం అదనంగా వచ్చింది. పన్నులకు సంబంధించి ఇంకా సుమారు రూ.2,500 కోట్ల బకాయిలు ఉన్నాయి. వీటిలో అత్యధికంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆస్తులకు సంబంధించిన పన్నులు, అలాగే, ఖాళీ స్థలాల పన్నులు అధికంగా వసూలు కావాల్సి ఉన్నాయి. మార్చి నెలలో ప్రకటించిన 50 శాతం వడ్డీ రాయితీ ప్రకటించడంతో కేవలం 6 రోజుల్లోనే మొత్తం ఆస్తిపన్నులు రూ.240 కోట్లు వసూలయ్యాయని అధికారులు చెప్పారు.

## మ్యాగ్జిమమ్ ట్యాక్సేషన్,మినిమమ్ రిలీఫ్

ప్రభుత్వ విధానాలు ఉన్నాయని ఆయన ఎద్దేవా చేశారు. పెట్రోల్ ధరలను సెస్సుల రూపంలో పెంచుతూ మోదీ ప్రభుత్వం ప్రజలను ఆర్థికంగా దోపిడీ చేస్తోందని కేటీఆర్ ఆరోపించారు. పన్నుల రూపంలో రాష్ట్రాలకు రావాల్సిన న్యాయమైన వాటాను ఇవ్వకుండా దేశ సమాఖ్య వ్యవస్థను నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు. దేశ ఆర్థికాభివృద్ధికి తెలంగాణ రాష్ట్రం గణనీయంగా సహకరిస్తున్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో అరకొర నిధులతో నెట్టుకురావాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయన అన్నారు. అధిక ఆదాయం సమకూరుస్తున్న రాష్ట్రాలపై కేంద్రం పెత్తనం చెలాయిస్తోందని ఆరోపించారు.

## నల్లాలకు మోటార్లు బిగిస్తే
# జరిమానా, కనెక్షన్ కట్

సూచించారు. 'మోటార్ ఫ్రీ ట్యాప్ వాటర్' పేరుతో ప్రత్యేక కార్యాచరణను సిద్ధం చేయాలని ఆదేశించారు. వేసవి కాలం రావడంతో నగర ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా ఉండేందుకు జలమండలి ఈ నిర్ణయం తీసుకుంది.

## తెలుగు రాష్ట్రాలకు కేంద్రం శుభవార్త

చర్చించారు. ఇరు రాష్ట్రాలకు చెందిన ముఖ్యమైన అంశాలపై క్లారిటీకి వచ్చారు. ఈ మేరకు విభజన చట్టంలోని అంశాలు, ఆస్తుల పంపకం, ఆర్థికపరమైన సమస్యలపై చర్చించారు. ఏపీ ఎస్ఎఫ్‌సీ విభజన, షెడ్యూల్ 9, 10లోని కార్పొరేషన్లు, కంపెనీల పంపకంపై ప్రధానంగా చర్చించారు. అలాగే, విదేశీ రుణాల పంపకం, రోడ్డు, రైలు, విద్యా సంస్థలకు సంబంధించిన అంశాలు చర్చకు వచ్చాయి.అలాగే రెండు రాష్ట్రాల్లో చేపట్టిన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, విద్యా సంస్థల పనులపై సమీక్ష చేశారు.ఈ సమావేశంలో భాగంగా అమరావతి నుంచి హైదరాబాద్ మధ్య గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మించాలని కేంద్రం నిర్ణయించింది. దీనికి సంబంధించిన పూర్తి నివేదికను వెంటనే తయారు చేయాలని రోడ్లు, రవాణా శాఖకు కేంద్ర హోంశాఖ ఆదేశాలు జారీ చేసింది. అలాగేఆంధ్రప్రదేశ్‌లో గ్రీన్ ఫీల్డ్ రిఫైనరీ కమ్ పెట్రో కెమికల్ కాంప్లెక్స్‌కు ఇదివరకే అనుమతి వచ్చింది. ఇప్పుడు మరో రిఫైనరీని ఏర్పాటు చేయాలనే ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనను పరిశీలించాలని పెట్రోలియం మంత్రిత్వ శాఖకు హోం శాఖ సూచించింది. విశాఖపట్నం స్పెషల్ రైల్వే జోన్‌కు గ్రీన్ సిగ్నల్ రాగా విశాఖపట్నం, విజయవాడ, హైదరాబాద్, కర్నూల్ కారిడార్ ఏర్పాటును కేంద్ర రైల్వే శాఖ పరిశీలించనుంది.వెనుకబడిన జిల్లాలకు ఇచ్చే గ్రాంట్ల విషయంలో ఏపీకి రావాల్సిన నిధులను విడుదల చేసేందుకు కేంద్ర ఆర్థిక, వ్యవసాయ శాఖలు చర్యలు తీసుకుంటున్నాయి. అమరావతి - అనంతపురం ఎక్స్‌ప్రెస్ హైవేకు సంబంధించి వీలైనంత త్వరగా డీపీఆర్‌లు రూపొందించాలని, అనుమతులు ఇవ్వాలని ఏపీ కోరగా, వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సంబంధిత శాఖకు కేంద్ర హోం శాఖ ఆదేశించింది. అమరావతి రింగ్ రోడ్డును ముందుగా అనుకున్న విధంగా 6 లైన్లలో 70 మీటర్ల వెడల్పుతో నిర్మించాలనే ప్రతిపాదనకు అలైన్‌మెంట్ పూర్తయిందని, మరో నాలుగు నెలల్లో కేంద్ర కేబినెట్ ఆమోదం కోసం పంపుతామని కేంద్ర రోడ్లు, ఉపరితల రవాణా శాఖ అధికారులు తెలిపారు. అమరావతి రైల్వే కనెక్టివిటీ కోసం ఎర్రుపాలెం, అమరావతి, నంబూరు సెక్షన్ పనులు ప్రారంభమయ్యాయని రైల్వే శాఖ అధికారులు తెలిపారు. విజయవాడ, విశాఖపట్నం మెట్రో లైన్ ప్రాజెక్టులకు సంబంధించి మరింత సమాచారం కావాలని కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ అధికారులు తెలిపారు.

## రేవంత్ బిల్లును కేంద్రానికి పంపించారు.. దానిపై చర్యలేవి?

సమస్యలు తీర్చాలంటే దేశాన్ని ఎక్స్‌రే తీయాలని అన్నారు. దళితులు, ఆదివాసీల సమస్యలపై దృష్టి సారించాలని ఆయన సూచించారు. వారి సమస్యలు పరిష్కరించేందుకు కేంద్రం సిద్ధంగా లేదని ఆరోపించారు. చనిపోయాక తన గురించి ప్రజలు ఏం ఆలోచిస్తారనేది అనవసరమని, తాను అనుకున్న పనులు పూర్తిచేశాక ప్రజలు తనను మరిచిపోయినా ఫర్వాలేదని అన్నారు. తెలంగాణలో కులగణన విజయవంతంగా నిర్వహించారని, దీని ఆధారంగా రిజర్వేషన్లు పెంచే ప్రయత్నాలు చేస్తున్నట్లు చెప్పారు. కులగణన వల్ల దేశంలో బీసీల సంఖ్య ఎంత ఉందో తెలుస్తుందని, ఈ విషయంలో దేశానికి తెలంగాణ దారి చూపిందని వ్యాఖ్యానించారు. రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదనే నిబంధనను తొలగిస్తామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు. తెలంగాణలో 90 శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీలు ఉంటే, సంపద మాత్రం వారి చేతిలో లేదని అన్నారు. దేశంలో కులగణన చేపట్టాలని ప్రధాని మోదీని కోరితే తిరస్కరించారని ఆయన ఆరోపించారు. వక్ఫ్ సవరణ చట్టం మత స్వేచ్ఛపై దాడి అని విమర్శించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వ రంగ సంస్థలను ఒక్కొక్కటిగా విక్రయిస్తున్నారని రాహుల్ గాంధీ ఆరోపించారు. వాటిని కేవలం ఇద్దరు వ్యాపారవేత్తలకే అప్పగిస్తున్నారని విమర్శించారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అక్రమాల ద్వారా గెలిచిందని ఆరోపించారు. ఆరెస్సెస్, బీజేపీ నిత్యం రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూనే ఉన్నాయని ఆయన అన్నారు.

## కుక్క తోకను ఆడిస్తుందా,లేదా తోక కుక్కను ఆడిస్తుందా.?

- **సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్ రావు సెటైర్లు - ఈ నెల 27న వరంగల్ లో బీఆర్ఎస్ రజతోత్సవ సభ**
- **యావత్ తెలంగాణ ఇప్పుడు కేసీఆర్ వైపు చూస్తోంది**
- **ఏడాది కాంగ్రెస్ పాలనలో ఏవి పాలో, ఏవి నీళ్లో ప్రజలకు తెలిసిందన్న హరీశ్**
- **తెలంగాణను కేసీఆర్ నిలబెడితే, రేవంత్ పడగొట్టారని విమర్శలు**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై మాజీమంత్రి బీఆర్ఎస్ నేత హరీశ్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.కేసీఆర్‌ది సాగు భాష అయితే రేవంత్ రెడ్డిది చావు భాష అని అన్నారు. కేసీఆర్ తెలంగాణను నిలబెట్టిండు కానీ రేవంత్ రెడ్డి తెలంగాణను పడగొట్టిండు అని ధ్వజమెత్తారు. ఢిల్లీలో కూడా రేవంత్ రెడ్డి పని అయిపోయింది అని అన్నారు. ఢిల్లీలో బీసీ సభకు రాహుల్ గాంధీ ఢిల్లీలో ఉండి కూడా ధర్నాకు హాజరుకాలేదు అని చెప్పుకొచ్చారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ ఆదేశిస్తే డిప్యూటీ సీఎం కేసులు ఉపసంహరించుకుంటారట అని మాజీమంత్రి హరీశ్ రావు ఎద్దేవా చేశారు. అంటే రేవంత్ రెడ్డి పెట్టింది తప్పుడు కేసులని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చెప్పకనే చెప్పారని అన్నారు. పటాన్ చెరు నియోజకవర్గ ఇన్‌చార్జి ఆదర్శ్ రెడ్డి పాదయాత్ర అనంతరం సిద్ధి వినాయక దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమానికి హాజరైన మాజీ మంత్రి హరీష్ రావు హాజరయ్యారు. ఇదేమి రాజ్యం. తోక కుక్క నాడిస్తున్నదా కుక్క తోక నాడిస్తున్నదా అర్థం కావడం లేదు. రేవంత్ రెడ్డి పెట్టింది తప్పుడు కేసులని ఉపముఖ్యమంత్రి బట్టి భట్టి విక్రమార్క చెప్పినట్టే కదా అని ప్రశ్నించారు. హెచ్‌సీయూ విద్యార్థులపై అక్రమంగా కేసులు పెట్టారు అని విడుదల చేసినట్టే కదా అక్రమ కేసులో పెట్టినందుకు రాష్ట్ర హోం శాఖ మంత్రిగా ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి హెచ్‌సీయూ విద్యార్థులకు క్షమాపణ చెప్పాలి అని మాజీమంత్రి హరీశ్ రావు డిమాండ్ చేశారు.

### ముక్కుపిండి ఎల్ఆర్ఎస్ వసూలు

తెలంగాణ రాష్ట్రప్రజానీకం కేసీఆర్ వైపు చూస్తుంది అని మాజీమంత్రి హరీశ్ రావు చెప్పుకొచ్చారు. ఈ ఏడాది పాలనలో ప్రజలకు పాలేవో నీళ్ళేవో అర్థం అయిపోయింది అని చెప్పుకొచ్చారు. రేవంత్ రెడ్డివి మాటలు తప్ప చేతలు లేవు అన్నది ప్రజలకు అర్థమయిపోయింది అని చెప్పుకొచ్చారు.'రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని అయినా నెరవేర్చారా.? నో ఎల్ఆర్ఎస్ అని అన్నారు కానీ ఇప్పుడు ఎల్ఆర్ఎస్ ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. మేము వస్తే ఫార్మాసిటీ భూములన్ని రైతులకు వాపసిస్తాం. ఇప్పుడేమో 16 వేల ఎకరాలు ఫార్మా సిటీ కోసం స్వీకరిస్తాం. జీవో 58,59 కింద ఇదే పటాన్ చెరువు నియోజకవర్గంలో వేల మంది పేదలకు పట్టాలు పంపిణీ చేశాం'అని మాజీమంత్రి హరీశ్ రావు విరుచుకుపడ్డారు.

### తులం బంగారం ఊసే లేదు

'ఈరోజు రేవంత్ రెడ్డి వచ్చినాక 58, 59 జీవో బందు పెట్టిండు. పైసలు కట్టినోళ్లకు కూడా పట్టాలు ఇవ్వడం లేదు. రైతుబంధు కేసీఆర్ 10,000 ఇస్తుండు, నేనొస్తే రూ.15,000 ఇస్తానన్నాడు. కొండ నాలుకకు మందు ఇస్తే ఉన్న నాలుక పోయినట్టు అయింది. రూ.15,000 కాదు కదా కేసీఆర్ ఇచ్చిన 10,000కి కూడా ఇప్పుడు దిక్కులేదు. వానకాలం రైతుబంధు, యాసంగి రైతుబంధు 40 పైసలు మందమేసి 60 పైసలు ఎగ్గొట్టిండు'అని మాజీమంత్రి హరీశ్ రావు ధ్వజమెత్తారు.'వానకాలం రైతుబంధు రూ.9వేల కోట్లు యాసంగి రైతుబంధు రూ. 5వేల కోట్లు. రెండు కలిపితే 14వేల కోట్లను రైతుబంధు కింద సీఎం రేవంత్ రెడ్డి ఎగ్గొట్టిండు.రుణమాఫీ అసలు ఇయ్యాల్సింది రూ.49 వేల కోట్లు.అసెంబ్లీలో చెప్పింది రూ.31 వేల కోట్లు, ఇచ్చింది మాత్రం 15, 16 వేల కోట్లు కూడా లేదు అని మాజీమంత్రి హరీశ్ రావు ధ్వజమెత్తారు. 'వానకాలం యాసంగికి ఎగ్గొట్టిన రైతుబంధు డబ్బులు రూ.14,000 కోట్లు రుణమాఫీకి పెట్టిండు. 50% రుణమాఫీ కూడా కాలేదు, రైతుబంధు రాలే, 4000 పెన్షన్ రాలే, అక్కచెల్లెళ్లకు మహాలక్ష్మి పెన్షన్ రాలే. కేసీఆర్ ఎన్నికల హామీ ఇవ్వకపోయినా 13 లక్షల పేదింటి ఆడపిల్లల కుటుంబాలకు కళ్యాణ లక్ష్మి చెక్కులు అందించారు.ఇప్పుడు పెళ్లయి పిల్లలు పుట్టినా కళ్యాణ లక్ష్మి చెక్కు లేదు తులం బంగారం వూసే లేదు. 'అని మాజీమంత్రి హరీశ్ రావు గుర్తు చేశారు.

### రేవంత్ రెడ్డి తెలంగాణను పడగొట్టిండు

'కేసీఆర్ తెలంగాణను నిలబెట్టిండు రేవంత్ రెడ్డి తెలంగాణను పడగొట్టిండు. రాష్ట్ర జీఎస్టీ ఆదాయం పూర్తిగా తగ్గిపోయింది. కేసీఆర్ గారు ఉన్నప్పుడు ప్రతి సంవత్సరం 12 శాతం జీఎస్టీ వృద్ధిరేటు ఉండేది'అని మాజీమంత్రి హరీశ్ రావు విరుచుకుపడ్డారు. 'దేశ జీఎస్టీ కంటే సగానికి తెలంగాణ జీఎస్టి వృద్ధిరేటు పడిపోయింది. దేశం 10 శాతం జీఎస్టీ వృద్ధిరేటు సాధిస్తే తెలంగాణ కేవలం 5% మాత్రమే వృద్ధిరేటు సాధించింది. కేసీఆర్ ఉన్నప్పుడు దేశ జిఎస్టి వృద్ధి రేటు కంటే ఎప్పుడూ ఎక్కువగానే ఉన్నాం తప్ప తక్కువగా లేం. కేసీఆర్ చెట్లు పెడితే రేవంత్ రెడ్డి వాటిని నరుకుతున్నాడు. మొన్న అగ్రికల్చర్ యూనివర్సిటీలో 100 ఎకరాల భూమి తీసుకొని అక్కడ చెట్లని నరికేసిండు. నిన్న హెచ్సీయు భూముల్లో 400 ఎకరాల అడవుల్లోనూ నరికి మూగజీవుల పాపం కట్టుకున్నాడు. ఏం పాపం చేశాయని మూగజీవాల ఉసురు పోసుకుంటున్నావు రేవంత్ రెడ్డి. హైడ్రా పేరుతో పేదల ఇండ్లను కూలగొట్టాడు రేవంత్ రెడ్డి. ఒక చిన్న పిల్ల వాళ్ళ నాన్న కొనిచ్చిన వాటర్ బాటిల్ తీసుకొని వస్తాను అన్నా వినకుండా ఇల్లును కూలగొట్టారు'అని మాజీమంత్రి హరీశ్ రావు విరుచుకుపడ్డారు.

### రేవంత్ రెడ్డిది చావు భాష

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ది సాగు భాష అయితే సీఎం రేవంత్ రెడ్డిది మాత్రం చావు భాషగా మాజీమంత్రి హరీశ్ రావు చెప్పుకొచ్చారు. కేసీఆర్ మాట్లాడితే మిషన్ కాకతీయ చెరువులు బాగు చేయడం ప్రాజెక్టుల నిర్మాణం చేసి రైతులకు నీళ్లు అందించాలని పదేపదే చెప్తారని అన్నారు. కానీ రేవంత్ రెడ్డి మాట్లాడితే పేగులు మెడలో వేసుకుంటా, తొక్కుతా చంపుతా తొడలదర కొడతా ఇలాంటి భాష రేవంత్ రెడ్డిది అని హరీశ్ రావు విరుచుకుపడ్డారు.

## తెలంగాణలో హైసెక్యూరిటీ నెంబర్ ప్లేట్ తప్పనిసరి

రిజిస్టరర్ అయిన వాహనాలన్నింటికీ ఈ హెచ్ఎస్ఆర్‌పీ బిగించాల్సిందే. ఇలా మార్చుకునేందుకు గడువును సెప్టెంబర్ 30 వరకు ప్రభుత్వం ఇచ్చింది. ఆ తర్వాత అలాంటి నెంబర్ ప్లేట్లు లేని వాహనాలపై కేసులు నమోదు చేస్తారు. ఈ నెంబర్ ప్లేట్ల కోసం రవాణా శాఖ సూచించిన ఈ వెబ్‌సైట్‌లోకి వెళ్లాల్సి ఉంటుంది. అక్కడే రిజిస్టర్ చేసుకోవాలి. వాళ్లు చెప్పిన డేట్‌కు వెళ్లి నెంబర్ ప్లేట్ మార్చుకోవాల్సి ఉంటుంది. ఇలా మార్చుకోకుంటే కేసులు బుక్ చేస్తామని రవాణా శాఖ హెచ్చరించింది. లేకుంటే బండి సీజ్ చేయడమైనా జరుగుతుందని వార్నింగ్ ఇచ్చింది. హెచ్ఎస్ఆర్‌పీ లేని వాహనాలకు బీమా, పొల్యూషన్ సర్టిఫికేట్స్ కూడా ఇవ్వబోరని తేల్చి చెప్పింది. హెచ్ఎస్ఆర్పీ అంటే హై సెక్యూరిటీ రిజిస్ట్రేష్ ప్లేట్. ఇది భారత దేశంలోని వాహనాల కోసం ప్రత్యేకంగా డిజైన్ చేసిన లైసెన్స్ ప్లేట్. దీనిని అల్యూమినియం, రెట్రో రిఫ్లెక్టివ్ షీట్‌లతో తయారు చేస్తారు. ఈ నెంబర్ ప్లేట్‌లు వాహన భద్రతను మరింత పెంచుతాయని ప్రభుత్వం చెబుతోంది. నకిలీ ప్లేట్‌ను నిరోధించడానికి, వాహన సంబంధిత నేరాలను అరికట్టడానికి ఉపయోగపడతుందని అంటున్నారు. భారత ప్రభుత్వం, ముఖ్యంగా రోడ్డు రవాణా తప్పనిసరి చేసింది. 2019 కి ముందు నమోదు అయిన వాహనారు కూడా ఈ ప్లేట్‌లను అమర్చుకోవాలని ఆదేశించింది. ఈ గడువును కేంద్రం పెంచుతూ వచ్చింది. దీనిపై రాష్ట్రాలకు స్వేచ్ఛను ఇచ్చింది. వారికి నచ్చిన సమయంలో అమలు చేయాలని సూచించింది.ఇప్పుడున్న ప్లేట్లతో పోల్చుకుంటే ఈ హెచ్ఎస్ఆర్‌పీ ప్లేట్‌లు చాలా భిన్నంగా ఉంటాయి. ఇవి ఎలక్ట్రానిక్‌గా వాహనంతో లిక్ అయ్యి ఉంటాయి. ఈ వివరాలు ఆటోమెటిక్‌గా ప్రభుత్వం వద్ద ఉన్న డేటా బేస్‌లో స్టోర్ అవుతుంది. దీనికి ప్రత్యేకమైన సెక్యూరిటీ సిస్టమ్ ఉంటుంది. అల్యూమినియంతో తయారు చేసిన ఈ ప్లేట్‌లకు రెట్రో రిఫ్లెక్టివ్ షీట్‌తో లాటమినెట్ చేసి ఉంటుంది. అందుకే రాత్రివేళల్లో కూడా మెరుస్తూ ఉంటాయి. వాహనం గుర్తించడం చాలా సులభమవుతుంది.ఈ ప్లేట్‌లకు అశోక చక్ర హోలోగ్రామ్ ఉంటుంది. ప్లేట్ పైన ఎడమవైపు 20ఎంఎం%శ%20ఎంఎం కొలతలతో ఈ హోలోగ్రామ్ ఉంటుంది. ఇది క్రోమియంతో తయారు చేస్తారు. దీనికి నకిలీ తయారు చేయడం చాలా కష్టం. తయారు చేసినా ఈజీగా గుర్తించవచ్చు. ఈ ప్లేట్‌కు కింది భాగంలో ఎడమవైపు పది అంకెల శాశ్వత గుర్తింపు పిన్ ఉంటుంది. దీన్నిలేజర్ టెక్నాలజీతో చెక్కి ఉంటుంది. రెండు నాన్ రీయూజబుల్ స్నాప్ లాక్‌లతో వాహనానికి ఫిట్ చేస్తారు. ఇవి తొలగించడం మార్చడం అంత ఈజీ కాదు. మీరు వినియోగిస్తున్న పెట్రోల్, డీజిల్, ఎలక్ట్రిక్ వాహనం అయితే అందుకు తగ్గ కలర్ కోడెడ్ స్టికర్ ను వాహనం విండ్ స్క్రీన్‌పై అతికిస్తారు. పెట్రోల్, సీఎన్జీ వాహనానికి నీలం, డీజిల్ వాహనానికి ఆరెంజ్, ఎలక్ట్రిక్ వాహనానికి ఆకుపచ్చ స్టికర్ ఇస్తారు.

## జగన్ క్షమాపణ చెప్పకపోతే న్యాయపోరాటం

పోలీసులు ఎంతో ఒత్తిడితో పనిచేస్తున్నారన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఇలా వ్యాఖ్యానించడం సరికాదని అన్నారు. జగన్ వ్యాఖ్యలపై రాష్ట్ర ప్రజలు ఆలోచించాలని కోరారు. జగన్ చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని క్షమాపణ చెప్పాలని లేకపోతే న్యాయపోరాటం చేస్తామన్నారు. పోలీసులు ప్రజల కోసం పనిచేస్తున్నారనే విషయాన్ని అర్థం చేసుకోవాలని సూచిచారు.

### - పోలీసు యూనిఫాం ఎవరో ఇవ్వలేదన్న సత్యసాయి జిల్లా ఎస్పీ

జగన్ చేసిన వ్యాఖ్యలపై సత్యసాయి జిల్లా ఎస్పీ రత్న కూడా స్పందించారు. పోలీస్ యూనిఫామ్ ఎవరో తమకు ఇచ్చింది కాదని తాము కష్టపడి సాధించామని ఎస్పీ రత్న జగన్‌కకు స్పష్టం చేశారు. పోలీసులు తప్పు చేస్తే సర్వీస్ రూల్స్ ప్రకారం చర్యలు తీసుకోవచ్చని తామంతా నిబద్ధతతో పని చేస్తున్నామని ఎవ్వరికీ అనుకూలంగా వ్యవహరించడం లేదని స్పష్టం చేశారు. వైసీపీ నేతలు కార్యకర్తలను సమీకరించి కావాలనే హెలిప్యాడ్ వద్దకు తరలించారని ఎస్పీ తెలిపారు.

### - యూనిఫారం అరటి తొక్క కాదు - ఎస్ఐ సుధాకర్

మరో వైపు జగన్ ఆరోపణలు చేసిన ఎస్ఐ సుధాకర్ కూడా ఘాటుగా స్పందించారు. రామగిరి మండల ఎస్ఐ సుధాకర్ యాదవ్ పై జగన్ చాలా ఆరోపణలు చేశారు. నేరుగా వీడియో కాల్స్ చేయించారని ఆరోపించారు. దీంతో ఆయన కూడా స్పందించారు. పోలీసులు యూనిఫామ్ ఊడదీస్తానంటే ఊడిపోవడానికి పోలీసు యూనిఫాం అరటితొక్క కాదన్నారు. పోలీసుల బట్టలు ఊడదీసి కొడతారా? అని ప్రశ్నించారు. జగన్ ఇష్తే పోలీసులు బట్టలు వేసుకోలేదని.. కష్టపడి చదివి, పరుగు పందెంలో పాసై, వేలమంది పాల్గొన్న పరీక్షలో నెగ్గి వేసుకున్న యూనిఫాం ఇదని చెప్పారు. తాము నిజాయతీగా ప్రజల పక్షాన నిలబడతామని, నిజాయతీగానే ఉద్యోగం చేస్తామని, నిజాయతీగానే చస్తామని, అంతే తప్ప అడ్డదారులు తొక్కబోమని స్పష్టం చేశారు. జాగ్రత్తగా మాట్లాడాలని, జాగ్రత్తగా ఉండాలని జగన్‌ను హెచ్చరించారు.

### పోలీసులపై తీవ్ర వ్యాఖ్యలు చేసిన జగన్

పోలీసులపై వైసీపీ అధినేత జగన్ ఇటీవల తీవ్ర వ్యాఖ్యలు చేస్తున్నారు. చంద్రబాబు నాయుడు మెప్పు కోసం వాళ్ల టోపిలపై ఉన్న సింహాలకు సెల్యూట్ కొట్టకుండా చంద్రబాబు చెప్పినట్లు చేస్తే అలాంటి పోలీసుల బట్టలు ఊడదీస్తామని మొదటి సారి విజయవాడలో తర్వాత రాప్తాడులో వ్యాఖ్యానించారు. ప్రతి పోలీసు అధికారి మీ ప్రవర్తనలో మార్పు తెచ్చుకోవాలని హెచ్చరించారు. ఈ వ్యాఖ్యలు వివాదాస్పదమవుతున్నాయి. తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పోలీసులు వ్యవహరిస్తున్న తీరుపై ఆ పార్టీ నేతలు విమర్శలు గుప్పించేవారు. అప్పుడు కూడా పోలీసు అధికారుల సంఘం తరపున జనకుల శ్రీనివాసరావు మీడియా ముందుకు వచ్చి తొడలు క్ొట్టి , మీసాలు తిప్పేవారు. కానీ ఇప్పుడు మాత్రం ఆయన పద్దతిగానే జగన్ మాటలను ఖండించారు.

## పోలీసులు కక్షపూరితంగా
# వ్యవహరిస్తున్నారు

**విశాఖపట్నం** మార్చి 2న పోలీస్ స్టేషన్లో జరిగిన ఘటనకు చెందిన సీపీ పుటేజీని 30 రోజుల తర్వాత ఎవరు విడుదల చేశారని జిల్లా మహిళా టిడిపి అధ్యక్షురాలు అనంతలక్ష్మి అన్నారు. కేవలం పోలీసులు కక్షపూరితంగానే వ్యవహరిస్తున్నారని,పోలీస్ కమిషనర్ ఈ కేసులో ఎంత సహకరించారని, టిడిపి ప్రభుత్వంలో పార్టీపరంగా ఎంతో కష్టపడ్డానని,ప్రస్తుతం ఆర్థిక నేరగాళ్లు అధికమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో నేను చెప్పుతో కొట్టిన వీడియో వైరల్ చేయడం ఎంతవరకు సమంజసమని ఆవేదన వ్యక్తం చేశారు.

2017 లో కొత్తూరు నరేంద్రకు 25 లక్షలు రూపాయలు అప్పు ఇచ్చానని,దీనిపై కేసు కూడా పెట్టానని,కోర్టులో కేసు కూడా వేశాను గెలిచానని అన్నారు. ఆర్థిక నేరగాళ్ల ఆట కట్టించాలని,నాకు పూర్తి న్యాయం జరిగే వరకూ పోరాడుతానని అన్నారు.ఈ సమస్య నా వ్యక్తిగతం.. పార్టీకి సంబంధం లేదని స్పష్టం చేశారు.

## మాజీ మంత్రి కారుమూరిపై టీడీపీ నేతల ఫిర్యాదు

**గుంటూరు** మాజి మంత్రి కారుమూరి నాగేశ్వర రావుపై టీడీపీ అధికార ప్రతినిధి కనపర్తి శ్రీను, మద్దిరాల మ్యాని, వేములపల్లి బుజ్జి పోలీసులకు పిర్యాదు చేసారు. మాజీ మంత్రి వైసీపీ నేత కారుమూరి నాగేశ్వరరావు వైసీపీ ఆత్మీయ సమావేశంలో అవాకులు చవాకులు పేలుతున్నాడు. గుంటూరు అవతల వాళ్ళని ఇవతల వాళ్ళని నరేకేస్తాం..పోడిచేస్తాం అని ఇష్టానుసారంగా మాట్లాడుతుంటే చూస్తూ ఊరుకోవాలా? మా నాయకుడు క్రమశిక్షణతో చేతులు కట్టేశాడు లేకపోతే వైసీపీ నేతలు కార్యకర్తలు రాష్ట్రం వదిలి ఎప్పుడో పారిపోయే వాళ్ళు. టీడీఆర్ బాండ్ల కుంభకోణంలో ప్రధాన సూత్రధారి కారుమూరి నాగేశ్వరరావు కూడా మాట్లాడటం సిగ్గుచేటని అన్నారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు పల్నాడు, గుంటూరు, బాపట్ల ఏరియాలలో బడుగు బలహీన వర్గాలకు రక్షణ లేకుండా చేశారు. హత్యలు మానబంగాలు, అక్రమ కేసులు పెట్టి తీవ్ర మనోవేదన గురిచేసిన సంగతి ప్రజలకు తెలుసు. ప్రజలు వైసీపీకి 11సీట్లు ఇచ్చి చెంపచెళ్లు మనిపించినా సిగ్గురాలేదు. జగన్మోహన్ రెడ్డి పుణ్యమా అని5గురు పోలీసు అధికారులు అబాసుపలయ్యి కేసులతో సతమతం అవుతున్నారు. కడప పర్యటనలో జగన్మోహన్ రెడ్డి పోలీసుల బట్టలు ఊడతీస్తానని పిచ్చిపిచ్చిగా మాట్లాడుతుంటే ప్రజలు చూస్తూ ఊరుకోరు. గుంటూరులో అటువాళ్ళని నరుకుతామని, బట్టలుడతీస్తామని కారుమూరి మాట్లాడటం చూస్తే వైసీపీ నేతలు పిచ్చి పరాకాష్టకు చేరిందని పిస్తుందని అన్నారు.

## ముంబై పర్యటనలో మంత్రి జూపల్లి కృష్ణారావు

**హైదరాబాద్ :** పర్యాటక రంగంలో పెట్టుబడులను ప్రోత్సహించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ఇందులో భాగంగా ఏప్రిల్ 10న ముంబైలో పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పర్యటించనున్నారు. ముంబై పోవై లేక్ లో ( 8 నుంచి 10వ తేదీ వరకు) జరుగుతున్న 20వ దక్షిణాసియా హోటల్ ఇన్వెస్ట్మెంట్ కాన్ఫరెన్స్ ‌ వర్క్ షాప్ లో మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొననున్నారు.ఇన్వెస్టర్లకు మెరుగైన రాయితీలు కల్పించి పూర్తి సహకారం అందిస్తామని మంత్రి జూపల్లి భరోసా కల్పించనున్నారు. తెలంగాణ నూతన పర్యాటక పాలసీతో పాటు ఎకో, టెంపుల్, మెడికల్ టూరిజంలో ఉన్న అవకాశాలను మంత్రి వివరించనున్నారు. ఆతిథ్య రంగంలో పెట్టుబడుల అవకాశాలను వివరించి ఇన్వెస్టర్లను తెలంగాణకు మంత్రి జూపల్లి ఆహ్వానించనున్నారు. పర్యాటక రంగంలో రూ. 15 వేల కోట్ల పెట్టుబడులను సమీకరించడం.. తద్వారా 3 లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని మంత్రి జూపల్లి కృష్ణారావు ఈ సందర్భంగా తెలిపారు.

# ధర్పల్లిలో బీజేపీ గావ్ బస్తి చలో కార్యక్రమం



**ధర్పల్లి(ప్రశ్న న్యూస్)** నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో ధర్పల్లి మండల కేంద్రంలో బిజెపి ఇన్చార్జి తన్నీరు శ్రీనివాస్ గావ్ బస్తీ చలో కార్యక్రమంలో పాల్గొని సభ్యులకు బూత్, అధ్యక్షులకు ప్రతి కార్యకర్తకు అవగాహన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ధర్పల్లి మండల ఇంచార్జ్ తన్నీరు శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ధర్పల్లి మండల బిజెపి అధ్యక్షుడు మహిపాల్ యాదవ్ మాట్లాడుతూ ప్రతి బూతులో ప్రతి కార్యకర్తను కలిసి అందర్నీ కలగలుపుని బిజెపి ప్రభుత్వం ఇచ్చే అభివృద్ధి పథకాల గురించి వివరించాలి ఎస్సీ వార్డులలో కూడా అందరికీ కనీసం నలుగురిని పార్టీలో జాయిన్ చేసుకునీ వారి కష్టాలు ఏంటి, బిజెపి ప్రభుత్వం చేస్తున్న పథకాలు ఏంటి అని తెలుసుకొని వారికి సమస్య లేకుండా చూసుకోవాలనిమూడు రోజుల కార్యక్రమం ఉంటుంది.ం

అందులో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ధర్పల్లి మండల ఇన్చార్జి తన్నీరు శ్రీనివాస్ పాల్గొని ప్రతి కార్యకర్తకు మన అభివృద్ధి పథకాలు అందించాలని అవగాహన కల్పిస్తూ ప్రతి మనిషి ప్రతి ఒక్కరిని బిజెపి పార్టీలో భాగస్వామ్యం తీసుకునేలా గా అవగాహన ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో బిజెపి ప్రభుత్వం చాలా మంచి మంచి పథకాలు ప్రారంభిస్తుంది. వాటిని ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండేలాగా కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ధర్పల్లి మండలాధ్యక్షుడు మహిపాల్ యాదవ్, కరక గంగారెడ్డి, ఇన్చార్జి కన్నీరు శ్రీనివాస్, మేతరి నారాయణ, బిక్కు భాయ్, అమ్రు బాయ్, గొల్ల మల్లయ్య, సరిచెందు, మాజీ సర్పంచ్ దేవేందర్ చౌహన్,తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధోగం మహోత్సవంలో పాల్గొన్న బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు జక్కుల తిరుపతి



వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ రూరల్ మండలంలోని చెక్కపల్లి గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న" శ్రీ రేణుక ఎల్లమ్మ సిద్ధోగ మహోత్సవం"లో బీజేపీ మండల ఉపాధ్యక్షులు మల్యాల రాజు గౌడ్ ఆహ్వానం మేరకు భాజపా జిల్లా కౌన్సిల్ సభ్యులు జక్కుల తిరుపతి హాజరై రేణుకా ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకొని గౌడ కులస్తులకు, గ్రామస్తులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ఉపాధ్యక్షులు దానే తిరుపతి, స్థానిక బూత్ అధ్యక్షులు సంతోష్ రెడ్డి, బీజేపీ నాయకులు లింగంపల్లి వెంకటేష్ ,మల్లారం తిరుపతి , సందేసారి మల్లిఖార్జున్, నందగిరి రాహుల్ గౌడ్, జంగం వంశీ, లింగంపల్లి కిషోర్, జంగం నరేష్, తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

# విడిసి అక్రమ కార్యకలాపాలపై ఉక్కుపాదంతో అణచివేస్తాం

**- పోలీస్ కమీషనర్ వెల్లడి**



నిజామాబాద్(ప్రశ్న న్యూస్)ఈ గ్రామాభివృద్ధి కమిటీలు గత 15 సంవత్సరాలక్రితం కొన్ని గ్రామాలలో గ్రామాభివృద్ధి కోసం గ్రామభివృద్ధికమిటీలు ఏర్పాటుచేసుకోవడం జరిగింది. గ్రామాలలో గ్రామాభివృద్ధి అవసరాలకు ప్రభుత్వం నుండి సహయ సహకారాలు పొందకుండా తమ అవసరాలను తీర్చుకోవడం కోసం గ్రామాభివృద్ధి కమిటీలను ఏర్పాటుచేసుకున్నారు. కాలక్రమేణ ఈ గ్రామాభివృద్ధి కమిటీ పేరుతో అభివృద్ధి కార్యక్రమాలను కాకుండా గ్రామాలలో జరిగే సివిల్ తగాదాలు, భూ తగాదాలు, వివాహ సంబంధ తగాదాలు అన్నదమ్ముల తగాదాలు, భార్యభర్తల తగాదాలలో వారిని పిలిపించి, అట్టి పంచాయితీలలో వారు విననియెడలవారికి దండుగా వేసి,చట్టం చేయవలసిన పనిని వారి చేతులోనికి తీసుకొని, వాళ్ళను పోలీస్ స్టేషన్ కు, న్యాయ స్థానాన్ని ఆశ్రయించకుండా గ్రామ ప్రజలను తాము చెప్పినవిధంగా వినాలని ఎవ్వరూకూడా పోలీస్ స్టేషన్, న్యాయస్థానాన్ని ఆశ్రయించరాదని లేనియెడల మా మాట వినని వారిని ఆ గ్రామం నుండి వెలివేస్తాము అని ,భయభ్రాంతులకు గురిచేసి, గ్రామంలో డబ్బులు వసూలు చేయడానికి గ్రామాభివృద్ధి కమిటి పేరుతో బెల్టుషాపులు, కూల్ డ్రింక్ షాపులు, కిరాణ షాపు, కోడిగ్రుడ్డు ధర పై యాక్షన్ (వేలం వేయడం) వేయడంలో ఎవరు ఎక్కువధర చెల్లిస్తారో ఆ వ్యక్తి మాత్రమే ఆ గ్రామంలో ఆ వస్తువులను అమ్మేటట్లు నియమముగా పెట్టి డబ్బులు వసూళ్ళు చేస్తారు.ఆ గ్రామంలో ఎప్పుడైన పంచాయితీలు నిర్వహించినప్పుడు ఇరువర్గాల నుండి డబ్బులు వసూళ్లు చేసి పంచాయితీలను నిర్వహిస్తారు. అట్టి డబ్బును విచ్చలవిడిగా ఖర్చుచేస్తారు. కావున గ్రామాభివృద్ధి కమిటి నిర్వహించే కార్యకలాపాలు పూర్తిగా చట్టవ్యతిరేకం.భాతర దేశంలో గల ఏ వ్యక్తి అయిన భారత ప్రభుత్వం చట్టాలను గౌరవించి ఆ చట్టాలకు లోబడే తమ కార్యకలాపాలు నిర్వహించాలి. ఎవ్వరికైన ఎలాంటి సమస్యలు వచ్చిన సంబంధిత శాఖలను సంప్రదించి ఆ శాఖ నుండి సహయసహకారాలు పొందాలి. కాని గ్రామాభివృద్ధి కమిటి వారు వాళ్లు చెప్పిందే శాసనం అని, చట్టం అని చెప్పి ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి తప్పుద్రోవ పట్టిస్తున్నారు. ఎవ్వరికైనా ఈ గ్రామాభివృద్ధి కమిటీల వలన ఎలాంటి ఇబ్బందుల వచ్చిన వారు తమ దగ్గరలోని పోలీస్ స్టేషన్ అధికారిని సంప్రదించగలరు. కావున భవిష్యత్తులో ఎవ్వరయిని ఇలాంటి బహిష్కరణలు చేసినట్లయితే వారిపై చట్టరిత్య కఠిన మైన చర్యలు తీసుకోబడును, ఎవ్వరిని కూడా ఉపేక్షించేది లేదు అని హెచ్చరించనైనది.

# ప్రశాంతంగా వేములవాడ బార్ అసోసియేషన్ ఎన్నికలు

- అధ్యక్ష స్థానానికి పోటాపోటీ...అధ్యక్షుని పదవికి బ్రేక్
- అభ్యర్థులకు సమానంగా పోలైన ఓట్లు
- రాష్ట్ర బార్ కౌన్సిల్ దే నిర్ణయం...!
- బార్ అసోసియేషన్ ఎన్నికల అధికారి : కేశన్నగారి గోపికృష్ణ



వేములవాడ,(ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ కోర్ట్ బార్ అసోసియేషన్ ఎన్నికలు బుధవారం బార్ అసోసియేషన్ హాల్లో జరిగాయి. అధ్యక్ష స్థానానికి తీవ్ర పోటాపోటీ నెలకొంది. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి గోపికృష్ణ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి: వేములవాడ బార్ అసోసియేషన్ ఎన్నికలకు 99 మంది ఓటర్లు ఉండగా 96 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని, అందులో అధ్యక్ష స్థానానికి పోటీలో ఉన్న గుడిసె సదానందం కు 48 ఓట్లు, గుండ రవికి 48 ఓట్లు రావడంతో అధ్యక్ష స్థానం ఎన్నిక "టై" అయిందని ఎన్నికల అధికారి కేశన్నగారి గోపికృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. అధ్యక్ష స్థానం ఎన్నికపై రాష్ట్ర బార్ కౌన్సిల్ కు సమాచారం అందించి, తుది నిర్ణయం వెల్లడిస్తామని తెలిపారు.

**- బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం**

వేములవాడ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా కటకం జనార్ధన్, ప్రధాన కార్యదర్శిగా గడ్డం సత్యనారాయణరెడ్డి, జాయింట్ సెక్రటరీగా సంపత్ గౌడ్,కల్చరల్, క్రీడల కార్యదర్శిగా గుజ్జే మనోహర్, గ్రంథాలయ కార్యదర్శిగా పంపరి శంకర్,కోశాధికారిగా బొజ్జ మహేందర్,మహిళా ప్రతినిధిగా జక్కుల పద్మ, సీనియర్ ఈసీ మెంబర్లుగా కనికరపు శ్రీనివాస్,అన్నపూర్ణ, కనపర్తి రాజశేఖర్,జూనియర్ ఈసీ మెంబర్లుగా యామ తిరుపతి,బూర సరిత,మహేష్ లు ఎన్నికయ్యారని ఎన్నికల అధికారి కేషన్నగారి గోపికృష్ణ ప్రకనలో పేర్కొన్నారు.ఈ ఎన్నికల్లో సహాయ ఎన్నికల అధికారిగా భీమా మహేష్ బాబు వ్యవహరించారు.

# రాజీవ్ యువవికాసం లబ్ధిదారులకు విజ్ఞప్తి: ఆర్డీవో



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం రాజీవ్ యువవికాసం పథకం.హైదరాబాద్ జిల్లా సికింద్రాబాద్ డివిజన్ పరిధిలో ఉన్న నవయువకులకు ఓ అద్భుతమైన అవకాశం ప్రభుత్వం ఏర్పాటు చేసింది.నిరుద్యోగ యువకులకు ఉపాధి అవకాశాలు లేక బాధపడుతున్న వారికోసం తెలంగాణ సర్కార్ "రాజీవ్ యువవికాసం పథకం"పరిచయం చేసిన విషయం విదితమే.కానీ ఆశించిన స్థాయిలో లబ్ధిదారుల నుంచి స్పందన రాకపోవడంతో అటు ప్రభుత్వం,ఇటు అధికారులు ఈ పథకాన్ని మరో పదిహేను రోజులు పొడుగిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారు.ఈ నెల ఎప్రిల్ వరకు గడువు పెంచిన్నారు.ఈ నేపథ్యంలో సికింద్రాబాద్ డివిజన్ రెవెన్యూ అధికారి సాయి కుమార్ నిన్న బుధవారం తిరుమల గిరి మండల్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తిరుమల గిరి మండల్ పరిధిలో ఉన్న యువతీ యువకులు రాజీవ్ యువవికాసం పథకం కింద అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.అలాగేఈ పథకానికి అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.అదిగాక సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో ఉన్న ఎనిమిది వార్డుల పరిధిలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు సికింద్రాబాద్ డివిజన్ రాజస్వ మండల అధికారి సాయి కుమార్ పేర్కొన్నారు.ప్రస్తుతంతిరుమల గిరి మండల్ పరిధిలో ఆన్ లైన్ ద్వారా ఇప్పటి వరకు "1290"మంది ఈ పథకం కింద దరఖాస్తులు చేసుకున్నట్లు తెలిపారు.అదిగాక రెవెన్యూ అధికారులకు ఇప్పటి వరకు కేవలం "300"దరఖాస్తులు మాత్రమే మండల కార్యాలయానికి చేరుకున్నాయని తెలిపారు.అలాగే ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకున్న వారి వివరాలు సేకరించి వారికి సమాచారం అందిస్తున్నామని వీలైనంత త్వరగా వార్డుల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లో గాని తిరుమల గిరి మండల్ కార్యాలయంలో గాని దరఖాస్తులు సమర్పించాలని కోరారు.బిసి, ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ల చెందిన ప్రతినిధులను భాగస్వామ్యం చేస్తున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో తిరుమల గిరి మండల్ డిప్యూటీ ఎంఆర్వో రేనుక, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కూకట్ పల్లిలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ భారీ ర్యాలీ




కూకట్ పల్లి(ప్రశ్నన్యూస్) రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదని, రాజ్యాంగ మార్పులు ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని కాంగ్రెస్ నాయకులు పట్నం సునీతా మహేందర్ రెడ్డి, కూకట్ పల్లి నియోజకవర్గ ఇన్చార్జి బండి రమేష్ , మైనారిటీ నాయకురాలు ఉజ్మా షాకీర్లు అన్నారు. ఏఐసిసి అధిష్టానం ఇచ్చిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పిలుపు మేరకు ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని బుధవారం కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ ఆధ్వర్యంలో కెపిహెచ్బి కాలనీ లో ఘనంగా నిర్వహించారు. అనంతరం రోడ్ నెంబర్ వన్ లో ఉన్న గాంధీజీ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. రమ్య గ్రౌండ్ వరకు పెద్ద ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి, మల్కాజ్గిరి పార్లమెంటు ఇన్చార్జి పట్నం సునీత మహేందర్ రెడ్డి, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్, కార్యక్రమ ఇంచార్జ్ ఉజ్మా శాకీర్లు మాట్లాడుతూ... మహాత్మా గాంధీని, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ను అవమానిస్తూ కేంద్ర హోం మంత్రి అమీషా చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకొని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మోడీ పాలనలో సామాన్యుడు బతికే పరిస్థితి లేదని, మోడీ రాజ్యాంగాన్ని మారుస్తానని చెప్పడం హాస్యాస్పదమని అన్నారు. ధరల నియంత్రణలో కేద్ర ప్రభుత్వం విఫలం చెందిందని సతీష్ రెడ్డి ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంతోపాటు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను తెలంగాణ వ్యాప్తంగా ఇంటింటికి తీసుకెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, కూకట్ పల్లి పట్టణ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి, పట్లోళ్ల నాగిరెడ్డి, తూము వేణు, కృష్ణారాజ్ పుత్, ప్రవీణ్, వెంకటేశ్వరరావు, దండగులు యాదగిరి, పుష్ప రెడ్డి, ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చంద్ర రాజేశ్వరరావు స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాటం చేయాలి: వి.ఎస్. బోస్

**సీపీఐ ఉప్పల్ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో ఘనంగా 31వ వర్ధంతి**




ఉప్పల్ (ప్రశ్న న్యూస్) నిజాం పునాదులను కదలించిన తెలంగాణ సాయుధ పోరాటంలో అగ్రగామిగా నిలిచి ప్రజల పక్షాన పోరాటం చేసిన కామ్రేడ్ చంద్ర రాజేశ్వర్ రావు స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి. ఎస్. బోస్ అన్నారు.చంద్ర రాజేశ్వర్ రావు 31వ వర్ధంతి సందర్భంగా ఈసీఐఎల్ లోని నీలం రాజశేఖర్ రెడ్డి భవన్ లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి ఎస్. బోస్ మాట్లాడుతూ ప్రజల అభ్యున్నతి కోసం, సామాజిక ప్రగతి కోసం నిరంతరం జరుగుతున్న విప్లవ పోరాటాల్లో చంద్ర వ్యక్తిత్వం గుర్తించబడినదని,8 శతాబ్దాల పైగా తాడిత, పీడిత ప్రజల సేవల్లో ఆయన రాజకీయ జీవితం అజేయమైనదిగా నిరూపితమైనదని వారు అన్నారు.కృష్ణాజిల్లాలో ఫ్యూడలిజం దొరలకు, జమీందారులకు, జాగీరుదారులకు వ్యతిరేకంగా రాజీలేని పోరాటాన్ని కొనసాగించి రైతాంగంలోనూ. గ్రామీణ పేద ప్రజానీకంలోనూ చైతన్యాన్ని పురికొల్పారన్నారు. దాదాపు 4 దశాబ్దాలకు పైగా చల్లపల్లి జమీందారులకు వ్యతిరేకంగా విరోచిత పోరాటం సాగించడం ద్వారా 2500 ఎకరాల జమీందారు భూములను భూమిలేని నిరుపేద వ్యవసాయ కార్మికులకు పంచిపెట్టారన్నారు. 40వ దశకంలో అప్పటి నిజాం ఆంధ్ర ప్రాంతమైన హైదరాబాద్ సంస్థానంలో నిజాం రాచరికానికి, వెట్టి చాకిరికి, భూస్వామ్య విధానానికి, వ్యతిరేకంగా ఉద్యమమే ఊపిరిగా, పోరాటమే ధ్యేయంగా ఎంచుకొని రైతులను, వ్యవసాయ కార్మికులను సమైక్యం చేసి సాయుధ పోరాటంలో చంద్ర నిర్వహించిన పాత్ర మరువలేమని వారు ఉద్ఘాటించారు.సామాజిక న్యాయం ఆయన చిరకాల వాంఛ అని. దేశ అభ్యుదయం, స్వాతంత్ర పరమార్థం, సామాజిక, సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని సాధించేందుకు ప్రజాస్వామ్యం సాధనంగా ఉపయోగపడాలన్నది చంద్ర అభిలాష అన్నారు.జీవతం కడక్షణం వరకు కమ్యూనిస్టుల ఐక్యత కోసం, అసంఖ్యాక భారత జనవాళికి విముక్తికోసం తపించిన చంద్ర జీవితం పోరాటాలకు సిద్ధాంత నిబద్ధతకు పర్యాయపదమని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి జీ. దామోదర్ రెడ్డి, సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్.శంకర్ రావు, ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె. ధర్మేంద్ర, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి సత్య ప్రసాద్ , సీపీఐ మండల కార్యవర్గ సభ్యులు నారా నర్సింహా,రాఘవేంద్రరావు, సాయిలు, కిరణ్, మురహరి, నదీమ్, మురళి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎంపీ డాక్టర్‌కి దేహశుద్ధి చేసిన స్థానికులు

**పార్వతీపురం మన్యం** పార్వతీపురం పట్టణంలో వసంత కుమార్ హాస్పటల్లో పైల్స్ సమస్యలకు వైద్యం చేసే సర్కార్ అనే ఆర్ఎంపీ డాక్టర్ హాస్పటల్ చుట్టు పక్కల నివసిస్తున్న స్థానికుల మహిళల అసభ్య కరమైన వీడియోలు తీశాడనే కారణంగా స్థానికులు ఆర్ఎంపీ డాక్టర్ కు దేహశుద్ధి చేసారు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

**- కార్మిక సంఘాల నాయకుల పిలుపు**

**మంథని** మే 20న దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న సమ్మెను జయప్రదం చేయాలని కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు.బుధవారం మంథని పట్టణంలోని ఆర్కే ఫ్లెక్సీ ప్రింటింగ్ హాలులో కార్మిక సంఘాల నాయకులు ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ సర్కార్ మూడవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వర్గం మీద పెద్దయెత్తున దాడిని పెంచారని స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తితో సాధించుకున్న కార్మిక చట్టాలను కాలరాసీ కార్మికులకు ఉరితాలుగా మారిన నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చి కార్మిక వర్గం పైన ముప్పేట దాడి చేస్తున్నారని కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మే 20న కార్మిక వర్గం సమ్మె సైరన్ మోగించనున్నాయని మంథని నియోజకవర్గ నలుమూలల నుండి కార్మిక వర్గం ఈ కార్యక్రమంలో పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షుడు కే విశ్వనాథ్, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి కడారి సునీల్, సిఐటియు జిల్లా అధ్యక్షుడు వేల్పుల కుమారస్వామి, ఐఎన్టియుసి నాయకులు ఉడుత శంకర్ యాదవ్,మల్లారెడ్డి, టియుసిఐ నాయకులు గూడూరి వైకుంఠం,కుమ్మరి ఆనందం, సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు బూడిద గణేష్, నాయకులు రాపల్లి రాజు, చిప్పకుర్తి చందు, సింగారపు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల్లో ఆటిజం లక్షణాలపై అశ్రద్ధ వద్దు

**- ప్రముఖ సైకియాట్రిస్ట్ శివ అనూప్ ఎల్లా**

**హైదరాబాద్** పిల్లలు జన్మించిన రెండు సంవత్సరాల లోపు ఆటిజం లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా వారికి వైద్యం అందించవలసిన అవసరం ఎంతైనా ఉంది అని అనన్య చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ప్రముఖ సైకియాట్రిస్ట్ శివ అనుప్ ఎలా సూచించారు.ఆటిజం ఉన్న చిన్నారులలో వారు జన్మించిన రోజునుండి రెండు సంవత్సరాలలోపు లక్షణాలను గుర్తించి సరైన జాగ్రత్తలు పాటించడంలో తల్లిదండ్రులకు అవగాహన ఎంతో ముఖ్యమని అన్నారు. లేనిపక్షంలో ఆటిజం ప్రభావంతో కాలక్రమేనా పిల్లలలో ఎదుగుదల ఆగిపోతుందని తెలిపారు. అందుకే అనన్య చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్ ఆధ్వర్యంలో మూడు నెలలు ఆటిజం ఉన్న పిల్లలకు ఉచిత స్క్రీనింగ్ అందించనున్నామని ఆటిజం సొసైటీ ఆఫ్ ఏపీ,తెలంగాణ వ్యవస్థాపకురాలు ఆదిమూలం మాధవి తెలియజేశారు. తల్లిదండ్రులు ఈ ఉచిత స్క్రీనింగ్ కొరకు అనన్య చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్ వెబ్సైట్ లిలిలి.జీబజీజూ.నీతీణ.తిని లో సంప్రదించవచ్చని తెలిపారు.

# గుడిసెలు పరిశీలించిన బద్వేలు ఆర్డిఓ చంద్ర మోహన్ రెవెన్యూ సిబ్బంది



**బద్వేలు** గోపవరం మండలం పి పి కుంట కుంట సమీపంలో నిరుపేదలైన వారు గుడిసెలు వేసుకుని నివాసం చేస్తున్న పరిసరాలను పరిశీలించిన బద్వేల్ ఆర్డీవో చంద్రమోహన్. కడప జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం మంగళవారం గోపవరం మండలం పి పి కుంట సమీపంలో నిరుపేదలైన వారు పురుషులు వేసుకొని నివాసమిస్తూ చేస్తున్నారు.అర్హులు ఎంతమంది ఉన్నారు వారిని పరిశీలించడానికి గోపవరం ఎమ్మార్వో త్రిభువన్ రెడ్డి. రెవెన్యూ సిబ్బంది. బద్వేల్ రెవెన్యూ డివిజనధికారి చంద్రమోహన్ సిబ్బంది. పరిశీలించి. అక్కడ నివాసం చేస్తున్న నిరుపేదలను వాళ్ల భాగు క్షమాలు అడిగి తెలుసుకున్నారు. స్థానిక ప్రజలు మాకు నీళ్లు మరియు కరెంటు రోడ్లు వేపించాలని ఆర్డిఓ ను అడగడం జరిగింది.

# కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశాం...

- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- బాల నగర్, చెక్కపల్లి, మల్లారం లో కొనుగోలు కేంద్రాల ప్రారంభం
- హాజరైన అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్



**వేములవాడ/వేములవాడ రూరల్, ఏప్రిల్ 09** రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని సరైన మద్దతు ధరకు విక్రయించేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ముందస్తుగానే కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నామని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు వేములవాడ పట్టణ పరిధిలో బాల నగర్, వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి, మల్లారం లో ఫ్యాక్స్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వ విప్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ,అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ తో కలిసి బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు.రైతులు పండించిన పంటలకు మద్దతు ధర ఇస్తూ కొనుగోలు చేస్తున్నామని వివరించారు..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళా తల్లులను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో రాష్ట్ర వ్యాప్తంగా 50 శాతం కొనుగులు కేంద్రాలను వారికి కేటాయించారని వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు పెద్ద పీట వేస్తున్నారని పేర్కొన్నారు. రైతులకు నాణ్యమైన విద్యుత్, ఎరువులు,మేలైన వంగడాలను ప్రభుత్వం తరుపున అందిస్తున్నామని తెలిపారు.రైతులకు ఏక కాలంలో రైతు ప్రయోజనాలు కోసం 21 వేల కోట్ల మేర రుణమాఫీ చేయడం జరిగిందని వెల్లడించారు.సన్న వడ్లు పండించే రైతులను ప్రోత్సహించాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి క్వింటాల్ కు అదనంగా రూ. 500 ఇస్తున్నదని తెలిపారు.పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. కలెక్టర్, అధికార యంత్రాంగం కొనుగోలు కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నారని వివరించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రైతులకు ఇబ్బంది లేకుండా అదనపు సెంటర్లు ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. ప్రజా ప్రభుత్వంలో నష్టపోయిన రైతులకు రూ.10,000 పరిహారం చెల్లించామని గుర్తు చేశారు.జిల్లాలో 248 సెంటర్లను ఏర్పాటు చేయనున్నామని, ఇందులో భాగంగా జిల్లా లో ఇప్పటి వరకు 35 సెంటర్లు ప్రారంభించామని తెలిపారు.కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వాహకులు చూడాలని, సరిపడా టార్పలిన్ కవర్లు, గన్ని సంచులు,ఇతర సామాగ్రి అందుబాటులో ఉంచాలని విప్ ఆదేశించారు. రైతులు పండించిన పంట చివరి గింజా వరకు కొంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వసంతలక్ష్మి, జిల్లా మేనేజర్ రజిత,జిల్లా సహకార అధికారి రామకృష్ణ, మార్కెట్ కమిటీ, ఫ్యాక్స్ చైర్మెన్ లు రోండి రాజు, ఏనుగు తిరుపతి రెడ్డి వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

# రూ.100 కోట్లతో జడ్చర్ల పట్టణ సమగ్రాభివృద్ధి

- ఒక ఏడాదిలోనే ఈ నిధులు తీసుకొస్తా
- అభివృద్ధి కోసం ఎవరితోనైనా కొట్లాడుతా
- రాజకీయాలకు కాదు అభివృద్ధికే ప్రాధాన్యతనిస్తా
- టియుఎఫ్ఐడిసి నిధుల్లో బీఆర్ఎస్ వార్డుకే ఎక్కువ నిధులిచ్చా
- జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి స్పష్టీకరణ



జడ్చర్ల(ప్రశ్న న్యూస్) ఒక ఏడాదిలోపుగా జడ్చర్ల పట్టణ సమగ్రాభివృద్ధి కోసం రూ.100 కోట్ల నిధులను తీసుకొస్తామని, పార్టీలకు అతీతంగా అన్ని మున్సిపల్ వార్డులను అభివృద్ధి చేస్తామని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి హామీ ఇచ్చారు. రాజకీయాలు చేయడం కంటే ఎక్కువగా తాను సమస్యల పరిష్కారానికి, సమగ్రాభివృద్ధికే ప్రాధాన్యత నిస్తానని టియుఎఫ్ఐడిసి నిధులతో ప్రస్తుతం చేపడుతున్న పనుల్లో ఎక్కువ నిధులను బీఆర్ఎస్ కౌన్సిలర్ ప్రాతినిథ్యం వహిస్తున్న వార్డుకే కేటాయించడం దీనికి నిదర్శనమని వివరించారు. తెలంగాణ పట్టణ ఆర్థిక వనరులు, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ(టియుఎఫ్ఐడిసి) నిధులతో జడ్చర్ల మున్సిపాలిటీలోని 27 వార్డులలో రూ.7.44 కోట్ల వ్యయంతో చేపడుతున్న సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణ పనులకు అనిరుధ్ రెడ్డి బుధవారం శంకుస్థాపనలు చేసారు. ఈ సందర్భంగానే అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం రూ.7.44 కోట్ల నిదులతో జడ్చర్ల పట్టనంలో 5.70 కి.మీ.ల సీసీ రోడ్లు, 3.50 కి.మీ.ల సీసీ డ్రైన్లు నిర్మించనున్నారని, ఈ పనులు పూర్తవుతుందని, ఆ తర్వాత వీటి నిర్మాణాలకు కూడా తాను శంకుస్థాపన చేస్తానని తెలిపారు. పనులు నిధులు మంజూరు కాకుండానే శంకుస్థాపనలు చేయనని, నిధులు మంజూరైన పనులకు మాత్రమే శంకుస్థాపనలు చేస్తానని స్పష్టం చేసారు. ప్రస్తుతం టియుఎఫ్ఐడిసి నిధులతో చేపట్టిన పనుల్లో ఎక్కువగా కాంగ్రెస్ వార్డులకే ప్రాధాన్యత ఇచ్చారని, తమ వార్డులను పట్టించుకోలేదని బీఆర్ఎస్ కౌన్సిలర్లు బాధపడుతున్నారని తనతో మున్సిపల్ చైర్ పర్సన్ చెప్పారని ప్రస్తావించారు. అయితే అలాంటిదేమీ లేదని, సమస్యలను పరిష్కరించడానికి తాను ప్రాధాన్యత ఇస్తానని చెప్పారు. ప్రస్తుతం రూ.7.44 కోట్లతో చేపడుతున్న పనులకు సంబంధించిన నిధుల్లో అన్ని వార్డుల కంటే అత్యధికంగా బీఆర్ఎస్ కౌన్సిలర్ ప్రాతినిథ్యం వహిస్తున్న 3 వ వార్డుకు రూ.1.14 కోట్లు కేటాయించామని అనిరుధ్ రెడ్డి చెప్పారు. ఒక వార్డుకు కేవలం ఐదు, పది లక్షల రుపాయలు ఇచ్చినంతమాత్రాన ఆయా వార్డులు పూర్తిగా అభివృద్ధి చెందవని, ఒక్కో వార్డు అభివృద్ధి కోసం కనీసం కోటి రుపాయలు కావాల్సి ఉంటుందని అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం మున్సిపాల్టీకి వచ్చిన టియుఎఫ్ఐడిసి నిధులు కాకుండా అదనంగా రూ.70 కోట్లు జడ్చర్ల మున్సిపాలిటీకి ఇవ్వాలని తాను ప్రభుత్వాన్ని కోరానని, ఈ విషయంగా ఆర్థిక శాఖామంత్రి భట్టి విక్రమార్కతో కూడా మాట్లాడానని ఈ ఏడాదిలో రూ.70 కోట్లు మున్సిపాలిటీకి వస్తాయని వెల్లడించారు.

కాగా ఈ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని నాగర్ కర్నూల్ రోడ్, శ్రీరామ్ నగర్, పాతబజారు, కల్వకుర్తి రోడ్డు, ఇందిరానగర్ కాలనీ, కావేరమ్మ పేట, నేషనల్ హైవే, విజయనగర్ కాలనీల్లో ఏర్పాటు చేసిన శిలాఫలకాలను అనిరుధ్ రెడ్డి ఆవిష్కరించారు. జడ్చర్ల పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు చెందిన లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేసారు.

# అన్నదాన ట్రస్టుకు 25 కిలోల బియ్యం అందజేత




వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ అర్బన్ మండలం, అనుపురం వాస్తవ్యులు కీ.శే. కంది శంకరయ్య జ్ఞాపకార్థం వారి కుమారులు మహేష్, అజయ్, విజయ్ లు పేదల, అన్నార్థుల అన్నదాన కార్యక్రమానికి 25 కిలోల బియ్యం అందించారని పేదలకు, అన్నార్థులకు అన్నదానానికి సహకారం అందించినందుకు “మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్” తరపున ట్రస్ట్ నిర్వాహకులు మధు మహేష్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# మండలాధ్యక్షులు బుర్ర శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో భాజపా ఆవిర్భావ అభియాన్



**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** వేములవాడ అర్బన్ మండల భాజపా అధ్యక్షులు బుర్ర శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గుర్రంవాణిపల్లి గ్రామంలో మండల పార్టీ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెవైమ్ జిల్లా అధ్యక్షులు రాగుల రాజిరెడ్డి హాజరై, పార్టీ సిద్ధాంతాలు, పార్టీ ఆవిర్భావ ఆవశ్యకత, పార్టీ కార్యకర్తలు గత 45 సంవత్సరాల కాలంలో ఎదుర్కొన్న ఒడిదుడుకులు, పార్టీ అంచెలంచెలుగా ఎదిగిన విధానం, పార్టీ నిర్మాణం, నరేంద్ర మోడీ నాయకత్వం లో జరిగిన అభివృద్ధి, చారిత్రాత్మక విజయాలు లాంటి పలు విషయాలను కార్యకర్తలకు వివరించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శులు చంద్రగిరి ప్రశాంత్, నర్సింగోజు శంకర్, ఉపాధ్యక్షులు జింక శ్రీనివాస్, తిప్పరవేని రాజు, ఎరుగోక్కుల రమేష్, కార్యదర్శులు కొలనూరి సంజీవ్ రెడ్డి, బూర శేఖర్, అధికారప్రతినిది విశ్వనాథం, శ్రీధర్, మండల కార్యవర్గ సభ్యులు గడ్డి ప్రశాంత్, కిసాన్ మోర్చా అధ్యక్షులు గోనెబాస్కర్, దళిత మోర్చా అధ్యక్షులు గంట మహేష్, యువమోర్చా అధ్యక్షులు నాంపల్లి అరవింద్, జిల్లా నాయకులు గుండెకర్ల లక్ష్మణ్, పోచంపల్లి భాను, బూత్ అధ్యక్షులు తునికి మహేష్, జక్కుల మధు, గాండ్ల తిరుపతి, చింతకుంట నర్సయ్య, ముడికే రాములు ,ముడికే శ్రీనివాస్, చొక్కాల ప్రశాంత్ ,నాంపల్లి తిరుపతి, జ్వాల లక్ష్మారెడ్డి, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

# పేదవాడి కడుపు నింపేందుకే సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం పథకం

కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కౌడిపల్లి గోపాల్



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్ ) కౌడిపల్లి మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామం మరియు బుజిరంపేట గ్రామంలో సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిన గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కౌడిపల్లి గోపాల్ మరియు కర్ని మధుసూదన్ రెడ్డి తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి పేదవాడికి ప్రభుత్వం ప్రతిషాత్మకంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినమని వారు తెలిపారు తద్వారా రేషన్ కార్డ్ దారులకు ఎలాంటి ఆర్థిక భారం లేకుండా సన్న బియ్యం అందుతాయని గోపాల్, మధుసూదన్ రెడ్డి తెలిపారు సన్న బియ్యం అన్నంతో కడుపునిండా అన్నం తింటున్నమని ఎంతోమంది నిరుపేదలకు ఈ పథకం ఉపయోగపడుతుందని వారు తెలిపారు మానవత దృక్పథంతో నడిపిస్తున్న గొప్ప పథకం అని రాష్ట్ర ప్రభుత్వానికి వారు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నామని కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కౌడిపల్లి గోపాల్, మరియు కర్ని మధుసూదన్ రెడ్డి తెలిపారు , గత ప్రభుత్వంలో దొడ్డు బియ్యం రేషన్ షాపుల ద్వారా తీసుకొని దొడ్డు బియ్యం క్వాలిటీ బాగోలేక రీసైకిలింగ్ చేయడం, వేరే వారికి అమ్మడం జరిగేది కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదని రాష్ట్ర ప్రభుత్వం వీటన్నిటికి చెక్ పెడుతు సన్న బియ్యం కార్యక్రమాన్ని ముందుకు తీసుకు వచ్చిందని కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కౌడిపల్లి గోపాల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్ని మధుసూదన్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు వడ్ల నితీష్ కుమార్, యూత్ కాంగ్రెస్ చింతల శ్రీకాంత్, కమ్మరి దుర్గ ప్రసాద్, మన్నే లక్ష్మణ్, గాజుల శ్రీనివాస్, తుంకి భాగేష్, లంబాడి సమ్యా, చింతల ముత్తు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు .

# బెట్టింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) జిల్లాలో ఎవరైన క్రికెట్, మరే ఇతర బెట్టింగ్‌లకు పాల్పడిన ప్రోత్సహించిన వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తామని జిల్లా ఎస్పీ శ్రీ. డి. ఉదయ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. ఇటీవల కాలంగా రాష్ట్రంలో సులభంగా డబ్బు సంపాదించాలనే ఆలోచనతో యువత అధికంగా క్రికెట్ బెట్టింగ్ యాప్‌ల మోజులో పడి వారి బంగారు భవిష్యత్తును అంధకారం చేసుకోవడమే కాకుండా అప్పుల పాల్కె ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. ముఖ్యంగా ప్రస్తుత రోజుల్లో ప్రపంచ వ్యాప్తంగా సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి సాధించడంతో ప్రతి ఒక్కరికి ఇంటర్‌నెట్ అందుబాటులోకి రావడంతో పాటు, సోషల్ మీడియా సైతం యువతకు మరింత చేరువ అయింది. తద్వారా మోసగాళ్ళ మోసపూరితమైన ప్రకటనలు, సందేశాలకు యువత ఆకర్షితుల్కె సులభంగా డబ్బు సంపాదించాలనే లక్ష్యంగా ఆన్‌ల్కెన్ బెట్టింగ్ యాప్ ద్వారా క్రికెట్ బెట్టింగ్ పాటు, ఇతరత్రా బెట్టింగ్‌ల వైపు యువత తొంగిచూడమే కాకుండా ఇంటి సభ్యులకు తెలియకుండా వీటిల్లో పెట్టుబడులు పెట్టి ఆర్థికంగా పూర్తిగా నష్టపోవడంతో పాటు కొన్ని సందర్భాల్లో యువత బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. ఈ బెట్టింగ్ భూతాన్ని కట్టడి చేయాల్సిన బాధ్యత మనందరిపై వుందని. ముఖ్యంగా ప్రస్తుతం దేశంలో ఐపియల్ సిజన్ ప్రారంభం అయింది. ఇది దృష్టిలో వుంచుకోని తల్లిదండ్రులు సైతం తమ పిల్లలపై నిఘా పెట్టాలని, ముఖ్యంగా వారు క్రికెట్ మ్యాచ్‌లు ప్రసారం అయ్యే సమయాల్లో వారి ప్రవర్తతో పాటు, వారు సెల్‌ఫోన్లలో మాట్లాడే సంభాషణపై తల్లిదండ్రులు దృష్టి పెట్టాలని, పిల్లల ప్రవర్తనను గమనిస్తూ ఉండాలని సూచించారు. జిల్లా పరిధిలో బెట్టింగ్‌లను కట్టడి చేసేందుకు గాను పెద్దఎత్తున చర్యలు చేపట్టడం జరిగిందని, ఇందుకోసం ప్రస్తుతం పోలీసులకు అందుబాటులో వున్న టెక్నాలజీని వినియోగించుకోవడంతో పాటు, టాస్క్‌ఫోర్స్‌తో పాటు ఇతర ప్రత్యేక బృందాలను వినియోగించుకొవడం జరుగుతోందని తెలిపారు. జిల్లాలో ఎవరైన బెట్టింగ్‌లను పాల్పడిన, పోత్సహించిన వారి పట్ల కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని ఎవరైన బెట్టింగ్‌లకు పాల్పడినట్లుగా సమాచారం అందితే తక్షణమే స్థానిక పోలీసులకుగాని లేదా డయల్ 100కు జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712657888 సమాచారం అందించాలని సూచించారుసమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి తెలిపారు .

# రోజూ వారి మెనూని పక్కాగా అమలు చేయాలి

జిల్లా అదనపు కలెక్టర్ నగేష్



మెదక్ ప్రతినిధి )ప్రశ్న న్యూస్) విద్యార్థులకు అందించే ఆహారం పట్ల రోజూ వారి మెనూని పక్కాగా అమలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ సిబ్బందిని ఆదేశించారు.బుధవారం, జిల్లాలోని టేక్మాల్ మండలంలో గల కేజీబీవీ పాఠశాలను జిల్లా అదనపు కలెక్టర్ సందర్శించి, పరిశీలించారు.ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి భోజనం చేస్తూ ముచ్చటించారు. ఎక్కడ నుంచి వచ్చారు? ఎలా చదువుతున్నారు? ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనాన్ని సమయానికి అందిస్తున్నారా? వంటి వివరాలను అడిగి తెలుసుకుంటూ, చక్కగా చదువుకొని ఉన్నత విలువలతో వృద్ధిలోకి రావాలని మార్గనిర్దేశం చేశారు.అలాగే ప్రతిరోజూ సరుకుల నాణ్యతను నిశితంగా పరిశీలించాలని, పరిశుభ్రమైన వాతావరణంలో భోజనం తయారు చేయాలని, నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా అనుసరించాలని, సమయానుగుణంగా రుచికరమైన పోషకాహారాన్ని విద్యార్థులకు ఇవ్వాలని, ఉపాధ్యాయులు, సిబ్బంది హాజరు రిజిస్టర్ లను తనిఖీ చేసి, సమయపాలన ఖచ్చితంగా పాటించాలని సూచించారు.(విద్యార్థినిల సామర్థ్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ముద్దసాని సేవలు మరువలేనివి

ఉమ్మడి కరీంనగర్ జిల్లా అభివృద్ధికి విశేష కృషి

నివాళులు అర్పించిన పోలాడి రామారావు



మంథని( ప్రశ్న న్యూస్) రాజకీయాలకు కొత్త ఒరవడి నేర్పి, ప్రజా జీవితంలో డైనమిక్ గా వెలుగొందిన మాజీ మంత్రి స్వర్గీయ ముద్దసాని దామోదర్ రెడ్డి ఉమ్మడి కరీంనగర్ జిల్లా అభివృద్ధికి చేసిన సేవలు మరువలేనివని ప్రజా సంఘాల జాతీయ అధ్యక్షుడు, ముద్దసాని ప్రియ శిష్యుడు పోలాడి రామారావు కొనియాడారు.పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా చూసుకుంటూ,అర్ధ రాత్రి వరకు సామాన్య ప్రజలతో మమేకమై వారి సమస్యలు పరిష్కరానికి కృషి చేసిన అరుదైన ఘనత దామోదర్ రెడ్డికే దక్కుతుందన్నారు. దామోదర్ రెడ్డి 13 వ వర్ధంతి సందర్భంగా నగరంలో సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నాయకుల తో కలిసి రామారావు ఘనంగా నివాళులు అర్పించారు.అప్పటి కమలాపూర్ నియోజకవర్గం , ఇప్పటి హుజురాబాద్ నుండి తెలుగుదేశం పార్టీ తరపున శాసనసభ్యుడిగా నాలుగుసార్లు వరుసగా గెలుపొంది దామోదర్ రెడ్డి చరిత్ర సృష్టించారని చెప్పారు.నారా చంద్రబాబు నాయుడు, టీడీపీ వ్యవస్థాపకులు, స్వర్గీయ నందమూరి తారక రామారావుల మంత్రివర్గంలో యువజన వ్యవహారాలు, పర్యాటక, రవాణా,సాంకేతిక శాఖల మంత్రిగా 3 సార్లు సమర్థవంతంగా విధులు నిర్వహించారని తెలిపారు. హుజురాబాద్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జిగా కూడా పనిచేసిన విషయాన్ని గుర్తు చేశారు. 1985లో తొలిసారి టిడిపి నుండి పోటిచేసి కాంగ్రెస్ అభ్యర్థి రామచంద్రారెడ్డిపై విజయం సాధించిన దామోదర్ రెడ్డి ఆ తర్వాత రాజకీయాలలో వెనుతిరిగి చూసుకోలేదని చెప్పారు.1989,1994,1999 ఎన్నికలలో వరుస విజయాలు సాధించిన ఆయన 2004 ఎన్నికల్లో పరాజయం చవిచూసారని తెలిపారు.అయినప్పటికీ ఆయన కాలం చెల్లే వరకు ప్రజా సమస్యలపై, ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాటం చేసే వారని అన్నారు.ఉమ్మడి జిల్లా మంత్రిగా జిల్లా అభివృద్ధికి ముఖ్యంగా రైతాంగ సమస్యల పరిష్కారానికి ఆయన చేసిన కృషి మరువలేనిది అన్నారు. దామోదర్ రెడ్డి హయాంలో నియోజకవర్గ వ్యాప్తంగా కాకతీయ కాలువ పరిధిలోని ఉప కాలువలు, డిస్ట్రిబ్యూటర్ లకు లైనింగ్ నిర్మాణ పనులను చేయించి కాలువల వెంట ఉన్న ఆయకట్టు గ్రామాలకు మానకొండూర్, శంకరపట్నం, వీణవంక, హుజురాబాద్, జమ్మికుంట, కమలాపూర్ మండలాల పరిధిలోని అన్ని గ్రామాలకు బీ టీ రోడ్లు నిర్మాణం చేయడం జరిగిందని చివరి ఆయకట్టు రైతులకు నీళ్ళు అందే విధంగా దామోదర్ రెడ్డి కాలువల వెంట నిరంతర పర్యవేక్షణ చేసి రైతు బాంధవుడిగా పేరు తెచ్చుకున్నారని అలాగే ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా రైతుల సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించి రైతులకు అందించిన విశేష సేవలు మరువలేనివి పోలాడి రామారావు నివాళులు అర్పించారు. ఆయన గతంలో మే 12 న 2000 సం లో. నా ప్రత్యేక విజ్ఞప్తి మేరకు ముద్దసాని అప్పటి ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని మా స్వగ్రామమైన మాన కొండూర్ మండల పరిధిలోని మా వన్నారం గ్రామానికి రప్పించి చంద్రబాబు పర్యటన ఏర్పాటు చేశారని ఆ సభలో మా విజ్ఞప్తి మేరకు గట్టుదుద్దెన పల్లి హైవే నుంచి శెంశాబాద్, మా వన్నారం గ్రామం నుంచి ఎరడపల్లి, అర్కండ్ల, గంగారం, ఎలబాక, చల్లూర్ వరకు 14 కి. మీ. పక్కా బీ టీ రోడ్డు నిర్మాణమునకు చంద్రబాబు తో మంజూరు చేయించి దామోదర్ రెడ్డి పూర్తి చేయించారని దీంతో మానకొండూర్, శంకరపట్నం, వీణవంక, జమ్మికుంట, హుజురాబాద్ మండలాల పరిధిలోని రైతులకు ఎంతో మేలు చేకూరిందని పోలాడి రామారావు తెలిపారు. అధికారం లో ఉన్న, ప్రతిపక్షం లో ఉన్నా ఉమ్మడి జిల్లా ప్రజలకు, రైతులకు, సామాన్యుల సమస్యల పరిష్కారానికి విశేష కృషి చేసిన దామోదర్ రెడ్డి లాంటి నాయకులు నేడు అరుదు అని కొనియాడారు.

# వైసిపి నేతలు నోటి దురుసు తగ్గించుకోకపోతే తగిన రీతిలో బుద్ధి చెప్తాం - ఎమ్మెల్యే గళ్ళా మాధవి

- కారుమూరి నాగేశ్వరరావు వ్యాఖ్యల వెనుక కుట్ర కోణం
- ఆయన పై క్రిమినల్ కేసు నమోదు చేయాలి: ఎమ్మెల్యే



**గుంటూరు ( ప్రశ్న న్యూస్)** వైసిపి నేతలు నోటి దురుసు తగ్గించుకోకపోతే తగిన రీతిలో బుద్ధి చెప్తామని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవి హెచ్చరించారు. టి.యన్.టి.యుసి నేతలతో ఎమ్మెల్యే మాధవి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులు ఎదురుకుంటున్న సమస్యలను ఎమ్మెల్యే మాధవి దృష్టికి టి.యన్.టి.యుసి నేతలు తీసుకొని వెళ్ళారు. విద్యుత్ కార్మికుల సమస్యలను సంబంధిత శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్యే గళ్ళా మాధవి హామినిచ్చారు. ఈ సందర్భముగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూఆంధ్రప్రదేశ్ లో జగన్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు కార్మికుల సమస్యలను గాలికి వదిలివేసి నేడు జగన్ రెడ్డి నుండి మాజీ మంత్రులు,మాజీ ఎమ్మెల్యేల వరకు బరితెగించి మాట్లాడుతున్నారని,నిన్నటి వరకు కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టాలని చూసారని, ఇప్పుడు పార్టీ నేతలను రెచ్చిగొట్టి శాంతి భద్రతలకు విఘాతం కలిగించి,అలజడి రేపే ప్రయత్నం చేస్తున్నారని ఎమ్మెల్యే మండిపడ్డారు. ఉదయం ఆ పార్టీ అధినేత జగన్ రెడ్డి పోలిసుల బట్టలు ఊడదీస్తానంటే, సాయంత్రానికి మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు గుంటూరు ఇవతల వాళ్ళను లాగికోడతాము, గుంటూరు అవతల వాళ్ళని నరికేస్తామని ఒక బహిరంగ వేదికగా చేసుకొని మాట్లాడటం వెనుక కుట్రకోణం దాగి ఉన్నదని పొలిసు ఉన్నతాధికారులు సుమోటోగా స్వీకరించి క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఎమ్మెల్యే కోరారు. ఈ సమావేశంలో గుంటుపల్లి శేషగిరిరావు, మదమంచి శ్రీనివాసరావు,సానికొమ్ము శ్రీనివాస్ రెడ్డి,పెనుమర్తి శ్రీనివాసరావు,పుల్లా సుందరం,సాధినేని శ్రీనివాస్ రావు, సాదు కేశవ నాయుడు,గుంజి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నరేందర్ రాజు జన్మదిన వేడుకలు



**ఉప్పల్ (ప్రశ్న న్యూస్)** హబ్సిగూడ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ బిఆర్ఎస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి భాస్కర్ ని నరేందర్ రాజు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ జన్మ దిన వేడుకల్లో ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యలను తీర్చడంలో కార్యకర్తలు ముందుండాలని, రాజకీయ పార్టీలకతీతంగా ఉప్పల్ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్దామని, కార్యకర్తలకు, నాయకులకు, ప్రజలకు ఎప్పుడు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని, ఇలాంటి జన్మదిన వేడుకలను నరేందర్ రాజు మరెన్నో జరుపుకోవాలని ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పసుల ప్రభాకర్ రెడ్డి,డాక్టర్ బి వి చారి, కైలాస్పతి గౌడ్, కంచర్ల సోమిరెడ్డి, కాలేరు నవీన్, యాకాంతరావు, వీరేందర్, హరీష్ చారి, అక్బర్, దినేష్, కైసర్ ,దశరథ్, ఖదీర్, రమేష్, లింగా నాయక్, మహేందర్, అబ్బో, శంకర్, మరియు కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పారిశుధ్య పనుల విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు:పులి శ్రీనివాసులు



**గుంటూరు( ప్రశ్న న్యూస్ )** నగరపాలక సంస్థ పరిధిలో పారిశుధ్య పనుల నిర్వహణలో కఠినంగా ఉంటామని, విధుల్లో నిర్లక్ష్యంగా ఉంటే తగు చర్యలు తీసుకుంటామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. కమిషనర్ శారదా కాలనీ, దుర్గా నగర్, బస్టాండ్, ఓల్డ్ క్లబ్ రోడ్, గోరంట్ల, అమరావతి రోడ్ తదితర ప్రాంతాల్లో పర్యటించి అభివృద్ధి, పారిశుధ్య పనులను పరిశీలించి సంబందిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని నూరు శాతం ఇంటింటి చెత్త సేకరణ చేయడం ద్వారా ప్రధాన ప్రాంతాల్లో బ్లాక్ స్పాట్స్ లేకుండా చేయవచ్చని, అందుకు పిన్ పాయింట్ గా పారిశుధ్య పనులు జరిగేందుకు తగిన కార్మికులు, పుష్ కాట్స్, వాహనాలు అందించామని తెలిపారు. అయినప్పటికీ కొందరు కార్యదర్శులు, ఇన్స్పెక్టర్ల పనితీరులో మార్పు లేదని, శారదా కాలనీ, దుర్గా నగర్ ప్రాంతాల్లో రోజు ఇంటింటికి చెత్త సేకరణకు కార్మికులు రాని కారణంగా రోడ్ల మీద వ్యర్ధాలు వేస్తున్నామని తెల్పడంతో సంబందిత ఇన్స్పెక్టర్ పాలపర్తి వెంకటేశ్వర్లుని తక్షణం అక్కడి నుండి బదిలీ చేయాలని సిఎంఓహెచ్ ని ఆదేశించారు. సదరు డివిజన్లో సమగ్ర పారిశుధ్య పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలని ఎస్ఎస్ కి తెలిపారు. బస్టాండ్, ఓల్డ్ క్లబ్ రోడ్ ల్లో ప్రతి కమర్షియల్ షాప్ డస్ట్ బిన్లు ఏర్పాటు చేసుకోవాలని, లేని వాటికి అపరాధ రుసుం విధించాలని ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు. మధ్యాహ్నం సమయంలో కార్మికులు తప్పనిసరిగా డ్రైన్లు శుభ్రం చేయాలని, సిల్ట్ కార్మికులను ప్రాధాన్యత క్రమంలో డివిజన్లకు కేటాయిస్తామనిట్ తెలిపారు.నోడల్ అధికారులు కూడా ప్రతి రోజు పారిశుధ్య పనులను పర్యవేక్షణ చేసి, లోపాలు ఉన్న ప్రాంతాల్లో నివేదిక ఇవ్వాలన్నారు.పర్యటనలో సిఎంఓహెచ్ డాక్టర్ అమృతం, ఎస్ఎస్ జి.ఐజాక్, టిపిఎస్ లు, ఏఈలు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు

# గర్భిణీల్లో రక్తహీనత నివారణ,పిహెచ్సీలో ప్రసవాలపై దృష్టి సారించాలి

- పిహెచ్సిసి లలో ఎంఎస్ఎంఎ కార్యక్రమం తనిఖీ చేసిన డాక్టర్ జగన్మోహన్



**పార్వతీపురం(ప్రశ్న న్యూస్)** సురక్షిత ప్రసవమే ధ్యేయంగా గర్భిణీలకు వైద్య సేవలు అందజేయాలని వైద్యారోగ్యశాఖ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు పేర్కొన్నారు. మండలంలో బందలుప్పి,డొకిశీల,పెదబొండపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో నిర్వహించిన పిఎంఎస్ఎంఎ కార్యక్రమాన్ని గర్భిణీలకు నిర్వహించిన ఆరోగ్య తనిఖీలు,వైద్య పరీక్షలు,వాటి నివేదికలు రికార్డులు,ఎంసిపి కార్డుల్లో పరిశీలించారు.హీమోగ్లోబిన్ శాతం కొంత మంది గర్భిణీల్లో వృద్ధి చెందకపోవడాన్ని గమనించి అందుకు గల కారణాలపై వైద్య సిబ్బందిని ఆరా తీశారు.ఐరన్,కాల్షియం మాత్రలు,పౌష్టికాహారం సరిగా తీసుకుంటున్నారా,లేదా గృహ సందర్శనలు చేసి గమనించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. హైరిస్క్ గర్భిణీలతో మాట్లాడి వారి ఆరోగ్యస్థితి,అందుతున్న వైద్య,అంగన్వాడీ సేవలపై అడిగి తెలుసుకున్నారు.వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు.పిహెచ్సీలో త్రాగు నీటి లభ్యతను పరిశీలించారు. వైద్యాధికారులు ఎప్పటికప్పుడు వైద్య సిబ్బందితో సమీక్షించి రక్తహీనత,హైరిస్క్ గర్భిణీల ఆరోగ్యం మెరుగుకు కార్యాచరణ చేయాలన్నారు.ప్రతీ నెలా పిహెచ్సీలో ఎన్ని సాధారణ కాన్పులు చేపడుతున్నారు రికార్డులో పరిశీలించారు.అన్ని సాధారణ ప్రసవాలు పిహెచ్సీలో జరిగేలా కృషి చేయాలన్నారు.స్టాఫ్ నర్సులకు బ్యాచ్ ల వారీగా జిల్లా కేంద్రంలో ప్రస్తుతం నిర్వహిస్తున్న ఎస్.బి.ఏ శిక్షణలు పిహెచ్సీ ప్రసవాల మెరుగుకు దోహదపడాలన్నారు.అనంతరం డాక్టర్ జగన్మోహన్ ల్యాబ్,లేబర్ రూమ్,వార్డు పరిశీలించారు.ఆసుపత్రి ఆవరణ,ప్రాంగణాన్ని ఎప్పటికపుడు పరిశు భ్ర%శీ%గా ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ ఎన్ఎంకె.తిరుమలప్రసాద్, డా ఐశ్వర్య,డా ధరణి,సూపర్వైజర్లు శ్రీరాములునాయుడు, సత్తిబాబు,శ్రీను,జయ లక్ష్మీ,ఎస్.జయ,శంకర్,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీని సందర్శించిన మంత్రి



సాలూరు (ప్రశ్న న్యూస్)సాలూరు మండలం కరసవలసలోని కస్తూరిభా గాంధీ బాలికా విద్యాలయాన్ని కేజీబీవీ రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేజీబీవీ నిర్వహణ, ఆహారం, విద్యా ప్రమాణాలపై ఫిర్యాదులు అందడంతో మంత్రి పాఠశాలను సందర్శించి ఆహార పదార్థాలు, పరిసరాల పరిశుభ్రత, బాలికల భద్రత, విద్యా ప్రమాణాలను పరిశీలించారు. మంత్రి పిల్లలతో మమేకమై పాఠశాల అవసరాలను అడిగి తెలుసుకున్నారు. సక్రమంగా నిర్వహించాలని పాఠశాల ప్రత్యేకాధికారిని ఆమె ఆదేశించారు. విద్యార్థినుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆమె తెలిపారు. ఏ విద్యార్థికి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకూడదని, జరిగితే ప్రత్యేక అధికారి బాధ్యత వహిస్తారని ఆమె తెలిపారు. విద్యా ప్రమాణాలు ప్రసిద్ధ సంస్థలకు తీసిపోని విధంగా ఉండాలి, విద్యార్థులు జాతీయ స్థాయి లేదా మరేదైన పరీక్షలో పోటీపడే దశలో ఉండాలని ఆమె స్పష్టం చేశారు. పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి అన్నారు. ఏ విద్యార్థికి రక్తహీనత ఉండకూడదని ఆమె ఉద్ఘాటించారు. ప్రత్యేక అధికారి, ఉపాధ్యాయులు విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని గమనించాలని, ఎలాంటి అనారోగ్యం వచ్చినా అప్రమత్తంగా ఉండి మెరుగైన వైద్యం అందించాలని ఆమె సూచించారు. పాఠశాలలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. పిల్లలతో కలిసి నేలపై కూర్చుని సంధ్యారాణి భోజనం చేశారు.గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఆర్ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సంక్షేమ నిధులను ప్రైవేట్ ఏజెన్సీ లు దోపిడి చేస్తున్నాయి

- భవన నిర్మాణ సంఘం జిల్లా కార్యదర్శి : గురజాల శ్రీధర్



**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** లేబర్ కార్డు ఉన్న భవనిర్మాణ కార్మికులకు హెల్త్ చెకప్ రక్త పరీక్ష పేరిట గ్రామాలలో వైద్య బృందాన్ని నిలిపివేయాలని భవన నిర్మాణ రంగం సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి గురజాల శ్రీధర్ డిమాండ్ చేశారు. వేములవాడ పట్టణంలో బుధవారం కార్మికులకు చేపట్టిన వైద్య పరీక్షలను వారు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరాజన్న సిరిసిల్ల జిల్లాలో గత కొన్ని నెలల నుంచి భవన నిర్మాణ లేబర్ కార్డు ఉన్న కార్మికులకు వైద్య రక్తపరీక్షల పేరిట వైద్య బృందం గ్రామాల్లో తిరుగుతూ కార్మికులను అనేక రకాలుగా మసి పూసి మారేడు కాయ మాటలు చెప్పి మీరు రక్త పరీక్షలు చేసుకోవాలని, ఫోన్లు చేసి ఇబ్బంది పెడుతున్నారన్నారని, తెలంగాణ రాష్ట్ర లేబర్ వెల్ఫేర్ సంక్షేమ బోర్డులో కార్మికుల సంక్షేమానికి వినియోగించవలసిన నిధులను ఈ రకంగా రక్త పరీక్షల పేరిట ఒక్కొక్క కార్మికునికి పరీక్షలు జరిపి దాదాపు 3500 రూపాయలు ఖర్చు చూపించి, కార్మికులకు హెల్త్ చెకప్ చేసామని కార్మికుల నిధులను బిల్లుల రూపకంగా "పే"చేసుకొని పక్కదారి పట్టిస్తున్నారని అన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు చెందాల్సిన నిధులను రాష్ట్ర లేబర్ డిపార్ట్మెంట్ కొన్ని హెల్త్ సంస్థలతో కుమ్మక్కై ఈ రకంగా కార్మికులను మోసం చేస్తున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు సంక్షేమ బెనిఫిట్ పెంచాల్సింది పోయి ఉన్న నిధులను కాజేయడానికి ఇలా అడ్డదారిలో కార్మికునికి రక్త పరీక్షలు పేరిట దోపిడీ చేస్తున్నారని. దీని పూర్తిగా రాజన్న సిరిసిల్ల జిల్లా భవన నిర్మాణ రంగం సంఘం సిఐటియు తీవ్రంగా తప్పుపడుతుందన్నారు. బేషరతుగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో వైద్య పరీక్షల పేరిట గ్రామాల్లో వైద్య బృందం ఇప్పటికైనా మానుకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరుగుతుందన్నారు. లేనిపక్షంలో భవన నిర్మాణ కార్మికులను కూడగట్టుకొని కలెక్టర్ కార్యాలయం ముందు జరుగుతున్న దోపిడీని అరికట్టడానికి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# రూ.లక్ష విలువైన కంప్యూటర్ సామాగ్రి యూబీఐ వితరణ

- ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ



**పార్వతీపురం( ప్రశ్న న్యూస్)** కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద లక్ష రూపాయలు విలువైన కలర్ బ్లాక్ అండ్ వైట్ ప్రింటర్లు,స్కానర్లను విరాళంగా యూబీఐ అందించినట్లు ప్రాజెక్ట్ అధికారి అశు తోష్ శ్రీవాస్తవ తెలిపారు. ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కార్యాలయంలో యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా ప్రాంతీయ కార్యాలయం అధికారుల నుంచి కంప్యూటర్ సామాగ్రిని, ప్రింటర్లను స్వీకరించారు. వీటిని పార్వతీపురం ఐటిడిఏ పరిధిలోని వసతి గృహాలకు వినియోగిస్తామని పీఓ తెలిపారు. సిఎస్ఆర్ కింద సామాగ్రిని యూబీఐ శ్రీకాకుళం ప్రాంతీయ కార్యాలయం అధికారులు, బెలగాం యూనియన్ బ్యాంక్ మేనేజర్ అందజేయడం పట్ల ప్రాజెక్ట్ అధికారి హర్షం వ్యక్తం చేశారు.

# ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్‌లు పెరిగేలా చర్యలు తీసుకోండి :కలెక్టర్ అరుణబాబు




పల్నాడు( ప్రశ్న న్యూస్ )ప్రభుత్వ పాఠ శాలలో రానున్న విద్యా సంవత్సరానికి అడ్మిషన్స్ గతంలో కంటే ఎక్కువగా ఉండాలని, కలెక్టర్ అరుణ బాబు అన్నారు. కలెక్టర్ కార్యాలయములోని పి.జి.ఆర్.యస్ హాలులో మండల విద్యా శాఖాధికారులు, ఐ.సి.డి.యస్ సూపేర్వైజర్స్ లతో విద్యా శాఖ ఆద్వర్యములో ప్రభుత పాఠశాలలో అడ్మిషన్స్ పై సమీక్ష సమావేశం నివహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత మూడు సంవత్సరములకన్నా 2025- 2026 స్సంవత్సరములో ప్రభుత్వ పాటశాలలో అడ్మిషన్స్ పెరిగేల చర్యలు తీసుకోవాలన్నారు. అంగన్ వాడీ కేంద్రాలలో సుమారుగా 8517 0-6 సంవత్సరములు ఉన్న పిల్లలు ఉన్నారని వారిని అందరని పి.పి.2 నుండి 1 వ తరగతిలో చేర్పించేలా అడ్మిషన్స్ వంద శాతం పూర్తి చేయాలన్నారు. వేసవి శేలవుల ద్రష్ట్యా పాఠశాలలు మూసే నాటికి సమావేశాలు నిర్వహించుకొని లక్ష్యాలను నిర్దేశించుకో వలన్నారు. ఐ.సి.డి.యస్ సిబ్బంది పిల్లల అడ్మిషన్స్ విసయములో సహకారం అందించాలన్నారు. బాల ఆధార యాప్ లో పెండింగ్ లో ఉన్న పిల్లల ఆధార్ వివరాలు త్వరితగతిన అప్లోడ్ చేయాలన్నారు. మదర్ అదార్ లో తప్పులను సరిచేయాలన్నారు.

ఆధార్ లేకుండా బర్త్ సర్టిఫికేట్ లు ఉన్న వారికి వెంటనే ఆధార్ కార్డులు పొందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ జి,ఓ 117 అమలులో వచ్చిన సమస్యలు వెంటనే పరిష్కరించేలా చూడాలన్నారు. జిల్లా విద్యా శాకాదికారి చంద్రకళ మాట్లాడుతూ జిల్లాలో 2031 అంగన్ వాడీ కేంద్రాలలో 8517 మంది పిల్లలు ఉన్నారన్నారు. పదో తరగతి పరీక్షలు కలెక్టర్ వారి ఆదేశాల తో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు లేకుండా ప్రశాంతంగా నిర్వహిచడం జరిగిందన్నారు. స్పాట్ వాల్యూవేషన్ కూడా బాగా జరిగిందన్నారు. ఐ.సి.డి.యస్ పి.డి. ఉమా దేవి, డి.ఆర్.డి.ఎ ప్రాజెక్ట్ అధికారి ఝాన్సీ రాణి తదితరులు పాల్గొన్నారు.

# దేశ ప్రజల అభీష్టం మేరకే హ్యాట్రిక్ విజయం సాధించిన భాజపా

- భాజపా వేములవాడ పట్టణాధ్యక్షులు : రాపెల్లి శ్రీధర్
- రాపెల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో భాజపా ఆవిర్భావ అభియాన్



**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** వేములవాడ పట్టణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో బుధవారం భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ అభియాన్ కార్యక్రమాన్ని పట్టణంలోని భీమేశ్వర గార్డెన్ లో పార్టీ క్రియాశీలక సభ్యుల సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గరిపెల్లి ప్రభాకర్ హాజరై పార్టీ సిద్ధాంతాలు,పార్టీ ఆవిర్భావ ఆవశ్యకత,భాజపా పార్టీ కార్యకర్తలు గత 45 ఏళ్ల కాలంలో ఎదుర్కొన్న ఒడిదుడుకులు,భాజపా పార్టీ అంచెలంచెలుగా ఎదిగిన తీరుతెన్నులు,పార్టీ నిర్మాణం, వాజపేయి,నరేంద్ర మోడీ నాయకత్వంలో జరిగిన అభివృద్ధి,చారిత్రాత్మక విజయాలు లాంటి పలు విషయాలను కార్యకర్తలతో పంచుకున్నారు. ఈ సందర్భంగా భాజపా పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ మాట్లాడుతూ భాజపా విధివిధానాలపై



సంపూర్ణ విష్వసంతోనే,దేశ ప్రజల అభీష్టం మేరకు కేంద్రంలో భాజపా ప్రభుత్వం కొలువుదీరిందని,బీజేపీ పార్టీ దేశ రక్షణకై అవతరించిన ఏకైక భారత దేశ పార్టీ అని, బీజేపీ ఫర్ వికసిత భారత్ అని కొనియడారు.అనంతరం ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ పార్టీ కోసం నిరంతరం నిస్వార్థ సేవలు అందించే కార్యకర్తలు కలిగిన ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యకులు అన్నం నర్సయ్య,కటుకం శ్రీనివాస్, వైభవ్ బాలరాజు,కోల కృష్ణస్వామి,పిన్నింటి హన్మండ్లు,గుడిసె మనోజ్,వాసం మల్లేశం,బిల్ల కృష్ణ, శంకర్,నామాల శేఖర్, సగ్గు రాహుల్, నాంపల్లి లక్ష్మణ్, పట్టణ క్రియాశీలక సభ్యులుపాల్గొన్నారు.

## ఇంట్లో లేకున్నా రూ.లక్ష కరెంటు బిల్లు ఎలా వచ్చింది..? కాంగ్రెస్ సర్కార్‌పై కంగన ఫైర్

బాలీవుడ్ స్టార్ నటి, మండి లోక్‌సభ నియోజకవర్గ బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ నివాసానికి రూ.లక్ష కరెంటు బిల్లు వచ్చింది. ఆ బిల్లు చూసి నటి ఒక్కసారిగా షాక్ అయ్యింది. ఈ మేరకు హిమాచల్ ప్రదేశ్ లోని కాంగ్రెస్ సర్కార్‌పై తీవ్ర స్థాయిలో మండిపడింది. తాను అసలు ఆ ఇంట్లోనే ఉండటం లేదని.. అలాంటప్పుడు రూ.లక్ష కరెంటు బిల్లు ఎలా వస్తుందని ప్రశ్నించింది.మీడియాతో బుధవారం నటి మాట్లాడారు. మనాలిలోని తన నివాసానికి రూ.లక్ష కరెంటు బిల్లు వచ్చినట్లు చెప్పారు. ఈ మధ్య కాలంలో తాను అసలు ఆ ఇంట్లోనే ఉండటం లేదని తెలిపారు. అలాంటప్పుడు అంత బిల్లు ఎలా వస్తుందని ప్రశ్నించారు. ఆ బిల్లు చూసి తాను షాక్‌కు గురైనట్లు చెప్పారు. హిమాచల్ ప్రదేశ్‌లో ఇలాంటి పరిస్థితులు సిగ్గు చేటు అని దుయ్యబట్టారు. రాష్ట్రంలో ఉన్న సోదరీ సోదరులను తాను ఒకటి కోరుతున్నానని, అందరం కలిసి సమస్యలపై క్షేత్ర స్థాయిలో పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. దేశం, రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.

తోడేళ్ల చెర నుంచి రాష్ట్రాన్ని కాపాడుకుందాం అంటూ నినదించారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది.



## హనుమంతుడి పాత్ర నాకో సవాల్



'ఈ రోజు ఇలా ఉన్నామంటే కారణం భగవంతుడు. దైవకృప వల్లే సృష్టి నడుస్తున్నదని ప్రగాఢంగా నమ్ముతా. 'రామాయణ'లో హనుమంతుడిగా మీ ముందుకు రాబోతున్నా. ఒక నటుడిగా నాకిది సవాల్.' అని సన్నీడియోల్ అన్నారు. బాలీవుడ్ నిర్మాతలతో కలిసి అల్లు అరవింద్ 'రామాయణ' చిత్రాన్ని నిర్మిస్తున్న విషయం తెలిసిందే. నితేష్ తివారీ దర్శకుడు. రణ్‌బీర్ కపూర్, సాయిపల్లవి సీతారాములుగా నటిస్తున్న ఈ పౌరాణిక హిందీ చిత్రంలో యశ్ రావణుడిగా కనిపించనున్నారు. ఆంజనేయుడి పాత్రను సన్నీడియోల్ పోషిస్తున్నారు. తాజాగా ఈ పాత్ర గురించి ఓ ఇంటర్వ్యూలో సన్నీ మాట్లాడారు. 'నాకు స్వతహాగా ఈ తరహా పాత్రలు ఇష్టం. ఎందుకంటే సరదాగా ఉంటాయి. తేలిగ్గా జనాల్లోకి వెళ్లిపోతాయి. ఇప్పటివరకూ షూటింగ్‌లో అయితే పాల్గొనలేదు. అవతార్, ప్లానెట్ ఆఫ్ ది ఏప్స్ చిత్రాల తరహాలో 'రామయాణ' చిత్రాన్ని నితేష్ రూపొందిస్తున్నారు. రీసెంట్‌గా ఈ సినిమాలోని నా పాత్రకు చెందిన డెమో చూపించారు.నిజంగా ఆశ్చర్యపోయా. హనుమంతుడి పాత్ర సామాన్యమైనది కాదు. దానికోసం ఎంతో జాగ్రత్తలు వహించాలి. నిష్టగా కూడా ఉండాలి. అందుకు తగ్గట్టుగా తయారవుతున్నా. కచ్చితంగా అందరికీ నచ్చే సినిమా అవుతుంది.' అని సన్నీడియోల్ తెలిపారు. కైకేయిగా లారాదత్తా, శూర్పనఖగా రకుల్ ప్రీత్‌సింగ్ నటిస్తున్నారు. రెండు భాగాలుగా సినిమా తెరకెక్కుతున్నది. తొలి పార్ట్ వచ్చే ఏడాది దీపావళికి, మలి పార్ట్ 2027 దీపావళికి విడుదల కానున్నాయి.

## డ్రాగన్ సెట్స్‌లోకి వచ్చేది అప్పుడే..

### ఎన్టీఆర్ -నీల్ మూవీ బిగ్ అప్‌డేట్




టాలీవుడ్ అగ్ర కథానాయకుడు యంగ్ టైగర్ ఎన్టీఆర్, కేజీఎఫ్, సలార్ చిత్రాల దర్శకుడు ప్రశాంత్ నీల్ కాంబోలో ఒక సినిమా రాబోతున్న విషయం తెలిసిందే. అంటూ రానున్న ఈ ప్రాజెక్ట్‌ను మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఎన్టీఆర్ 31గా ఈ ప్రాజెక్ట్ రాబోతుంది. ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్ శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న విషయం తెలిసిందే. ఇప్పటికే హైదరాబాద్‌లోని పలు లొకేషన్స్‌లో ప్రశాంత్ నీల్ కీలక సన్నివేశాలను చిత్రీకరించారు. అయితే తాజాగా ఈ మూవీ షూటింగ్‌కి సంబంధించి సాలిడ్ అప్‌డేట్‌ను ప్రకటించారు మేకర్స్.ఎన్టీఆర్ ఎప్పుడెప్పుడు ఈ మూవీ సెట్స్‌లో అడుగుపెట్టబోతున్నాడు అని అభిమానులు ఎదురుచూస్తుండగా.. వారికి గుడ్ న్యూస్ చెబుతూ.. ఈ నెల 22 నుంచి తారక్ ఈ మూవీ షూటింగ్‌లో పాల్గొంటారని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఇక ఈ క్రేజీ అప్‌డేట్‌తో ఎన్‌టీఆర్ అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా రూపొందనున్న ఈ సినిమాకు రవి బస్రూర్ సంగీతం అందించనున్నారు.

## నాగసాధువు దుష్ట సంహారం



అగ్ర కథానాయిక తమన్నా నటిస్తున్న సూపర్‌నేచురల్ థ్రిల్లర్ 'ఓదెల-2'. ఇందులో ఆమె నాగసాధువు భైరవి పాత్రలో కనిపించనుంది. అశోక్‌తేజ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి అగ్ర దర్శకుడు సంపత్‌నంది క్రియేటర్‌గా వ్యవహరిస్తున్నారు. ఆయనే కథ, స్క్రీన్‌ప్లే, సంభాషణలందించారు. ఈ నెల 17న ప్రేక్షకుల ముందుకురానుంది. మంగళవారం ముంబయిలో జరిగిన ఈవెంట్‌లో థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేశారు. ఓ దుష్టశక్తి నుంచి ఓదెల గ్రామానికి పొంచి ఉన్న ముప్పు గురించి తెలుసుకున్న అక్కడి ప్రజలు భయభ్రాంతులకు గురవుతారు. తమ జీవితాలను చీకటి కబళించబోతున్నదని ఆవేదన చెందుతారు. అలాంటి సమయంలో వారిని రక్షించడానికి నాగసాధువు గ్రామంలోకి ప్రవేశిస్తుంది. చెడుని ఎదుర్కోవాలని ప్రతిజ్ఞ చేస్తుంది. ఈ నేపథ్యంలో నడిచే పరిణామాలతో టీజర్ ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగింది. నాగసాధువుగా తమన్నా నటన, విజువల్ ఎఫెక్ట్స్ హైలైట్‌గా నిలిచాయి. హెబ్బా పటేల్, వశిష్ట ఎన్ సింహ, యువ తదితరులు నటించిన ఈ చిత్రానికి సంగీతం: అజనీష్ లోక్‌నాథ్, నిర్మాణం: మధు క్రియేషన్స్, సంపత్‌నంది టీమ్ వర్క్స్, దర్శకత్వం: అశోక్‌తేజ.

## సందేశాత్మకంగా 'డియర్ ఉమ'



సుమయరెడ్డి కథానాయికగా నటిస్తున్న చిత్రం 'డియర్ ఉమ'. ఈ సినిమాకు ఆమె నిర్మాణ బాధ్యతలు నిర్వర్తించడంతో పాటు రచయితగా కూడా పనిచేశారు. పృథ్వీ అంబర్ కథానాయకుడు. సాయిరాజేష్ మహాదేవ్ దర్శకుడు. ఈ నెల 18న ప్రేక్షకుల ముందుకురానుంది. మంగళవారం దర్శకుడు శివ నిర్వాణ ఈ చిత్ర టీజర్‌ను విడుదల చేశారు.'గుడిలో దేవుడి వద్ద చేసే ప్రార్థనల కన్నా, హాస్పిటల్‌లో నాలుగు గోడల మధ్య చేసే ప్రార్థనలే ఎక్కువ' అనే సంభాషణతో మొదలైన టీజర్ ఆసక్తికరంగా సాగింది. వైద్య వ్యవస్థ నేపథ్యంలో సందేశాత్మకంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించారని టీజర్‌ను బట్టి అర్థమవుతున్నది. కమల్ కామరాజు, సప్తగిరి, అజయ్‌ఘోష్, ఆమని, రాజీవ్ కనకాల తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: రధన్, దర్శకత్వం: సాయిరాజేష్ మహాదేవ్.

## హృతిక్ హీరోగా మైత్రీ సినిమా?



చిత్ర నిర్మాణంలో మైత్రీ మూవీ మేకర్స్ దూకుడు మామూలుగా లేదు. ఒకే టైమ్‌లో చిరంజీవి, బాలకృష్ణలతో సినిమాలు తీయడమే కాక, రెండిటినీ సంక్రాంతి బరిలోకి దింపి.. తమతో తామే పోటీ పడ్డ క్రెడిట్ మైత్రీ వారిది. ఈ నెల 10న ఆ సంస్థనుంచి 'జాట్' సినిమా రానుంది. బాలీవుడ్ స్టార్ సన్నీడియోల్ హీరోగా, టాలీవుడ్ డైరెక్టర్ మలినేని గోపీచంద్ దర్శకత్వంలో నిర్మించిన ఈ హిందీ సినిమాపై దేశవ్యాప్తంగా భారీ అంచనాలున్నాయి.ఇదిలావుంటే.. ఈ వేడిలోనే మరో బాలీవుడ్ హీరో హృతిక్ రోషన్‌తో కూడా ఓ సినిమా చేసేందుకు మైత్రీవారు సన్నాహాలు చేస్తున్నట్టు వార్తలొస్తున్నాయి. టాలీవుడ్ డైరెక్టర్ కె.ఎస్.రవీంద్ర(బాబీ) ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తారట. ఇటీవలే హృతిక్‌కి బాబీ కథ కూడా వినిపించారట. దానికి హృతిక్ ఓకే చెప్పినట్టు తెలుస్తున్నది. ప్రస్తుతం హృతిక్ 'వార్ 2' షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. ఆ తర్వాత 'క్రిష్ 4' ఎలాగూ ఉంది. పైగా ఆ సినిమా ద్వారా హృతిక్ దర్శకుడిగా కూడా పరిచయం కానున్నారు. మరి ఇంత బిజీ షెడ్యూల్‌లో బాబీకి హృతిక్ ఛాన్సిస్తాడా?.. అనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. మరి ఈ వార్తలో నిజం ఎంతుందో తెలియాలంటే ఇంకొన్ని రోజులు ఆగాల్సిందే.

## తెలంగాణ నేపథ్యంలో 'దండోరా'

శివాజీ ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం 'దండోరా'. మురళీకాంత్ దర్శకత్వంలో రవీంద్ర బెనర్జీ ముప్పానేని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ జరుగుతున్నది. ఇటీవలే రెండో షెడ్యూల్‌ను మొదలుపెట్టారు. 25 రోజుల పాటు జరిగే ఈ షెడ్యూల్‌లో శివాజీ పాల్గొంటున్నారు. ఆయనపై కీలక సన్నివేశాలను తెరకెక్కిస్తున్నారు.తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో స్థానిక సంస్కృతి, సంప్రదాయాలను ఆవిష్కరిస్తూ, గ్రామాల్లో భూస్వాముల దౌర్జన్యాలపై సామాన్యుల తిరుగుబాటును చూపించే చిత్రమిదని, చక్కటి హాస్యం..వ్యంగ్యంతో పాటు హృదయాన్ని కదిలించే భావోద్వేగాలుంటాయని మేకర్స్ తెలిపారు. నవదీప్, నందు, రవికృష్ణ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: మార్క్ ఆర్ రాబిన్, దర్శకుడు: మురళీకాంత్.



## ఆలయ పునః నిర్మాణానికి దాతలు ముందుకు రావాలి బోర్డ్ మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్

**- భూమి పూజలో పాల్గొన్న జంపన ప్రతాప్.**



**సికింద్రాబాద్ (ప్రశ్న న్యూస్)** న్యూ బోయిన్ పల్లి చిన్నతోకట్ట శ్రీ దేవి నల్లపోచమ్మ ఆలయ పునర్నిర్మాణ పనులకు బుధవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్, టి.ఎన్. శ్రీనివాస్,ముప్పిడి మధుకర్ ముఖ్య అతితులుగా హాజరై పూజా కార్యక్రమాలు నిర్వహించి శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ.. శిథిలావస్థకు చేరిన పలు ఆలయాల పునర్నిర్మాణానికి దాతలు ముందుకు రావాలని ఆలయాల అభివృద్ధికి తమవంతు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అల్లూరి కుటుంబ సభ్యులు ,ఆలయ కమిటీ సభ్యులు సాయిబాబా యాదవ్ ముకేశ్ యాదవ్, కొండల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## జూలూరుపాడు ప్రెస్ క్లబ్ పైన వస్తున్న ఆరోపణలు తీవ్రంగా ఖండించిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వీరు నాయక్




**జూలూరుపాడు ( ప్రశ్న న్యూస్)** బుధవారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన అత్యవసర సమావేశంలో అధ్యక్షులు వీరు నాయక్ మాట్లాడుతూ మండల ప్రెస్ క్లబ్ నుంచి కంచ పోపు నరసింహారావును గత రెండు నెలల క్రితమే తొలిగించడం జరిగిందన్నారు. దీన్ని తెలుసుకోకుండా కొంతమంది ఆసరా చేసుకొని తమ క్లబ్ పైన దుష్ప్రచారానికి పాల్పడుతున్నారు. కంచపోగు నరసింహారావు స్థానంలో దోమలపల్లి గోపిని నియమించి కూడా రెండు నెలలు అయిందన్నారు. కానీ కొందరు తమ క్లబ్ మీద బురదజల్లే కార్యక్రమంలో భాగంగా తప్పుడు ప్రచారం చేస్తున్నారు. కావున తమ క్లబ్బు నుంచి అతనిని తొలగించాము దీనిని అందరు గమనించగలరు .మరల మా క్లబ్ పేరు అధికారుల దగ్గర కానీ అనధికారుల దగ్గర గాని అతను మా పేరు వాడిన యెడల మాకు సంప్రదించగలరు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు దోమలపల్లి గోపి, బానోతు రమేష్, బురం రమేష్, సురేందర్ పాల్గొన్నారు

## దళారుల చేతిలో మిర్చి రైతులు మోసపోకండీ

**- గోరు బంజారా కాంగ్రెస్ నాయకులు బోడ రవి**




**జూలూరుపాడు (ప్రశ్న న్యూస్)** సుజాతనగర్ మండల పరిధిలోని మిర్చీ వ్యాపారుల కొనుగోలు అమ్మకాలు పరిస్థితి బాగోలేదని అన్ని మోస పూర్వకమైన దళారులు తయారయ్యారని రైతులకు సరైన గిట్టుబాటు ధర లేక ఇబ్బంది పడుతున్నారని బోర్ బంజారా నాయకులు రవి తెలిపారు , ఏ విధంగా ఉండాలి తెలుసుకోవడానికి రాబోవు రోజుల్లో అక్రమ దారుల నుంచి రైతులు ఇప్పటికైనా ఎవరు మోసపోకండి హెచ్చరించారు, ఈ విషయమై రైతులు దళాలు చేతిలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించడం జరిగిందనీ గోరు బంజారా కాంగ్రెస్ గిరిజన నాయకుడు రవి డిమాండ్ చేశారు.

## ఆర్టిఐ కమిషనర్ ను నియమించండి: ఎరుకల మహేందర్ గౌడ్



**అంబర్ పేట( ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశాక ప్రజా సమస్యలను పరిష్కరిస్తానని, ప్రజలకు ఎన్నో వాగ్దానాలు చేసి ప్రభుత్వం ఏర్పాటు చేశాక, ఇచ్చిన హామీలను పక్కనపెట్టి, ప్రజలకు అవసరమైన సమాచారాన్ని అడిగిన ప్రభుత్వ అధికారులు ఇవ్వకపోవడం శోచనీయమని, సమాచార కమిషనర్ లేక ప్రభుత్వ కార్యాలయాల్లో ఆర్టిఐ లు వేస్తే దానికి సరియైన సమాధానం ఇవ్వడం లేదని, సామాన్యునికి ప్రశ్నించే హక్కును సమాచార హక్కు 2005 కల్పించిందని సమాచార కమిషనర్ ని తక్షణమే నియమించాలని ఆర్టిఐ రక్షా హ్యూమన్ రైట్స్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు ఎరుకల మహేందర్ గౌడ్ డిమాండ్ చేశారు. సామాన్యుల చేతులకి బ్రహ్మ అస్త్రం సమాచార హక్కు చట్టమని అన్నారు.

## జిల్లా సమగ్రాభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర కీలకం

**- ఉద్యోగులు, అధికారుల సమన్వయంతో జిల్లా సమగ్రాభివృద్ధికి కృషి చేద్దాం : కలెక్టర్ లక్ష్మీశ**



విజయవాడ ( ప్రశ్న న్యూస్ ) జిల్లా సమగ్రాభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర కీలకమని ఉద్యోగులు, అధికారుల సమన్వయంతో జిల్లాను అన్ని రంగాలలో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేసి ప్రభుత్వ లక్ష్యాలు నేరవేర్చాడంలో భాగస్వామ్యులము అవుదామని కలెక్టర్ డా . లక్ష్మీశ అన్నారు. ఏపిఎన్జివో అసోసియేషన్ ఎన్టిఆర్ జిల్లా విజయవాడ నగర కార్యవర్గ సభ్యులు కలెక్టరేట్లో కలెక్టర్ లక్ష్మీశను మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా శాఖకు నిర్వహించిన ఎన్నికలలో నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులు డి. సత్యానారాయణరెడ్డి, సహా అధ్యక్షులు వి.వి. ప్రసాద్, కార్యదర్శి పి. రమేష్‌లకు కలెక్టర్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ను అభివృద్ధి పదంలో అగ్రగామిక నిలపడంలో ఉద్యోగుల సహకారం ఎంతో కీలమైనదన్నారు. సంక్షేమానికి అభివృద్ధికి సమప్రాధాన్యతనిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపించాలన్న ప్రభుత్వ లక్ష్యాన్ని నేరవేర్చాడంలో ఉద్యోగుల భాగస్వామ్యం కీలకమన్నారు. జిల్లా యంత్రాంగం ఉద్యోగులకు అప్పగించిన లక్ష్యాలను సాధించడంలో మరింత కృషి చేయాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలను ప్రజలకు చేరువ చేయడంలో ఉద్యోగులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. ఉద్యోగులు పారదర్శకమైన సేవలను అందించి జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి పదంలో నిలిపేందుకు కృషి చేయాలని కలెక్టర్ లక్ష్మీశ కోరారు. అనంతరం నూతర కార్యవర్గ సభ్యులను లక్ష్మీశ సత్కరించి అభినందనలు తెలిపారు. కలెక్టర్‌ని మార్యాదపూర్వకంగా కలిసిన వారిలో జిల్లా నూతన అధ్యక్షులు డి. సత్యనారాయణరెడ్డి, సహా అధ్యక్షులు వి.వి. ప్రసాద్, కార్యదర్శి పి. రమేష్, జల్లా కార్యవర్గ సభ్యులు బి. సతీష్ కుమార్, డి. విశ్వనాథ్, జి.రామకృష్ణ, బివి రమణ, వి. నాగార్జున నగర కార్యవర్గ సభ్యులు కె. శివలీల, సివిఆర్ ప్రసాద్, ఎస్‌కె నజీర్ ఉద్దీన్, యం. శ్రీనివాసరావు, కాశీమ్ సాహేబ్, రాంబాబు, విజయశ్రీ, జి. వరప్రసాద్, టి.విద్యాసాగర్, కేశర గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ రెడ్ క్రాస్ బృందాన్ని అభినందించిన కలెక్టర్ సుమిత్ కుమార్



**చిత్తూరు (ప్రశ్న న్యూస్)** జాతీయ స్థాయిలో పాల్గొని అవార్డులు సాధించిన రెడ్ క్రాస్ విద్యార్థులను రాష్ట్ర రెడ్ క్రాస్ బృందాన్ని కలెక్టర్ చాంబర్ నందు కలెక్టర్ సుమిత్ కుమార్ అభినందించారు. కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో జాతీయ స్థాయిలో కూడా మంచి ప్రతిభా కనపరిచి అవార్డులు తీసుకొచ్చి జిల్లా కు రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆ బృందాన్ని అభినందించారు. మార్చి 24 నుండి 28 వరకు ఒడిస్సా రెడ్ క్రాస్ సొసైటీ భుబనేశ్వర్ నందు నిర్వహించిన "అంతర్రాష్ట్ర జూనియర్ రెడ్ క్రాస్ విద్య శిక్షణ క్యాంపు" నకు ఆంధ్రప్రదేశ్ రెడ్ క్రాస్ 4 జిల్లాల నుండి 19 మంది జేఆర్సి విద్యార్థులు విజయం కాలేజ్ చౌదరి రాజమండ్రి విజయ కుమారి కాగా స్టేట్ కౌన్సిలర్ గా చిత్తూరు రెడ్ క్రాస్ నుండి చిరంజీవి తోపాటుగా అంతర్రాష్ట్ర క్యాంపులో 7 రాష్ట్రాల నుండి విద్యార్థులు పాల్గొనడం జరిగింది.ఈ అంతరాష్ట్ర క్యాంపులో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఆంధ్ర ప్రదేశ్ జూనియర్ రెడ్ క్రాస్ బృందం ఉత్తమ కౌన్సిలర్ ఉత్తమ రాష్ట్ర జె ఆర్ సి బృందం కు ఒడిషా రెడ్ క్రాస్ జనరల్ సెక్రెటరీ విశ్రాంత ఐ ఎ యస్ గణేష్ చంద్ర పాత్ర గారి ద్వారా అవార్డులు అందుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ.మోహన్ కుమార్, రెడ్ క్రాస్ చైర్మన్ వి. రమేష్ బాబు, కోశాధికారి డా.ఎం. తేజోమూర్తి, యం సీ సభ్యులు యం ఆర్ అరుణ కుమారి, జిల్లా కార్యదర్శి ఆర్ సహదేవ నాయుడు, పరిపాలన అధికారి గోపి,జిల్లా కోఆర్డినేటర్చిరంజీవి, చౌదరి, జూనియర్ రెడ్ క్రాస్ విద్యార్థులు పాల్గొన్నారు.

## పెమ్మసాని చొరవతో బస్ రూట్ పునరుద్ధరణ

**- బస్సు రూట్ పునరుద్ధరించాలంటూ పేరేచర్ల, పెదపలకలూరు ప్రజల విజ్ఞప్తి**
**- ఆర్టీసీ అధికారులకు సూచించిన పెమ్మసాని**



**గుంటూరు (ప్రశ్న న్యూస్)** పెదపలకలూరు, పేరేచర్ల మీదుగా గుంటూరు - విజయవాడ రాకపోకలకు వీలుగా పేరేచర్ల నుంచి పల్లె వెలుగు బస్సు రూట్ లను పునరుద్ధరించండి అని ఆదేశించిన పెమ్మసాని చొరవతో ఆర్టీసీ అధికారులు పేరేచర్ల నుంచి గుంటూరు - విజయవాడకు ప్రత్యేక బస్సు రూట్ లను పునరుద్ధరించారు. గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ని కార్యాలయంలో పేరేచర్ల - పెదపలకలూరు ప్రజలు ఇటీవలే కలిసి వినతులు సమర్పించారు. పేరేచర్ల నుంచి ఆర్టీసీ రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని, ఉద్యోగాలు, పలు వ్యాపారాల నిమిత్తం గుంటూరు, విజయవాడకు రాకపోకలకు వీలుగా సహకారం బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ ఆయా ప్రాంత ప్రజలు ఈ సందర్భంగా పెమ్మసాని ని కోరారు. ఈ సందర్భంగా స్పందించిన పెమ్మసాని ఆర్టీసీ ఉన్నతాధికారులతో మాట్లాడి పేరేచర్ల, పెదపలకలూరు, గుజ్జనగుండ్ల, కొరిటేపాడు, లాడ్జి సెంటర్ మీదుగా గుంటూరు - విజయవాడకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని సూచించారు. పెమ్మసాని సూచనల మేరకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేసిన అధికారులు రోజుకు 15 ట్రిప్పులను నిర్వహించేలా చర్యలు చేపట్టారు. ఆయా బస్సు ట్రిప్పుల సమయాలను కూడా వెల్లడిస్తూ జిల్లా ప్రజా రవాణా అధికారి ఎం. రవికాంత్ ఇటీవలే ప్రకటన కూడా నిర్వహించారు. ప్రజా వినతుల మేరకు తక్షణమే స్పందించి, అధికారులను అప్రమత్తం చేస్తూ, బస్సు సౌకర్యం ఏర్పాటు చేసిన పెమ్మసాని చొరవకు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఎంక్వైరీ ఆఫీసర్‌గా ఇబ్రహీంపట్నం మండల విద్యాధికారి

- వివరణాత్మక నివేదిక సమర్పించాలి : జగిత్యాల జిల్లా విద్యాధికారి కె రాము
- విద్యార్థుల శ్రేయస్సు, భవిష్యత్తు ను దృష్టిలో ఉంచుకుని ఎంక్వైరీ ఆఫీసర్ నియామకం
- ఎంక్వైరీ సజావుగా జరిపి విద్యార్థులకు న్యాయం జరుగాలి అంటున్న ప్రజలు, ప్రజా సంఘాలు



**జగిత్యాల జిల్లా బ్యూరో(ప్రశ్న న్యూస్)** ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న అమ్మాయిలతో, అసభ్యంగా ప్రవర్తిస్తున్న హెడ్ మాస్టర్ గంగా రెడ్డి పై ఎంక్వైరీ కమిటీ వేస్తున్నట్టు జగిత్యాల జిల్లా విద్యాధికారి రాము తెలిపారు. ఎంక్వైరీ ఆఫీసర్ గా ఇబ్రహీంపట్నం మండల విద్యాధికారిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.జగిత్యాల రూరల్ ప్రాంతం లోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న అమ్మాయిలతో, హెడ్ మాస్టర్ కె గంగా రెడ్డి అసభ్యంగా ప్రవర్తిస్తున్నట్టు స్కూల్ విద్యార్థినులు, తల్లి తండ్రులు, గ్రామ ప్రజలు 2025 ఏప్రిల్ 4 వ తేదీన, జిల్లా విద్యాధికారి రాము కు పిర్యాదు చేసిన విషయం తెలిసిందే. విద్యార్థినులతో హెడ్ మాస్టర్ గంగా రెడ్డి తన ఇష్టం వచ్చినట్టు ప్రవర్తిస్తున్నాడని, వేధింపులకు గురి చేస్తున్నాడని జగిత్యాల జిల్లా విద్యాధికారికి మొర పెట్టుకొట్టుకున్న విషయం తెలిసిందే.విద్యార్థుల శ్రేయస్సు, భవిష్యత్తు ను దృష్టిలో ఉంచుకుని జిల్లా విద్యాధికారి రాము, హెడ్ మాస్టర్ పై ఎంక్వైరీ కమిటీ వేస్తూ ఉత్తర్వులను జారీ చేసినట్టు తెలిపారు.ఎంక్వైరీ ఆఫీసర్ గా ఇబ్రహీంపట్నం మండల విద్యాధికారిని నియమించినట్టు తెలిపారు.

### జగిత్యాల రూరల్ పోలీసు స్టేషన్ లో పిర్యాదు చేసిన విద్యార్థినులు:

ప్రభుత్వ స్కూల్ లో చదువుతున్న అమ్మాయిలతో, హెడ్ మాస్టర్ అసభ్యంగా ప్రవర్తిస్తున్నట్టు, స్కూల్ విద్యార్థినులు, తల్లి తండ్రులు జగిత్యాల రూరల్ పోలీసు స్టేషన్ లో కూడా పిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు.

## సిలిండర్ ధరలను తగ్గించాలి

**- పెంచిన జిఎస్టీ సుంకాలను తగ్గించాలి**
**- సీపీఐ పార్టీ నియోజకవర్గం ఇంఛార్జి : కడారి రాములు**



**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** వేములవాడ పట్టణంలో బుధవారం సీపీఐ పార్టీ వేములవాడ నియోజకవర్గం ఇంఛార్జి కడారి రాములు ఆధ్వర్యంలో పెరిగిన సిలిండర్ ధరలకు నిరసనగా,కేంద్ర బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానానికి నిరసనగా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెంచిన సిలిండర్ ధరలు,జీఎస్టీ సుంకాలను తగ్గించాలని,లేని యెడల పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణ సీపీఐ కార్యదర్శి గాజుల పోశెట్టి,ఎల్ల దేవరాజ్,పండుగ పోచమల్లు, పెంట మల్లయ్య,శేఖర్,నర్సయ్య, తదితర సీపీఐ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పేరుకే పరామర్శ ప్రదర్శించినవన్నీ ఫ్యాక్షనిస్ట్ పోకడలే : డా.గొట్టిపాటి లక్ష్మీ

- పోలీసుల బట్టలు ఊడదీయిస్తానన్న జగన్ వ్యాఖ్యలు ఏపీ పోలీస్ వ్యవస్థకే మాయని మచ్చ
- తప్పు తెలుసుకొని జగన్ బేషరతు క్షమాపణ చెప్పేవరకు పోలీస్ వ్యవస్థ పోరాడాలి
- పోలీస్ అధికారుల సంఘం న్యాయస్థానాల్ని ఆశ్రయించైనా జగన్ కు శిక్షపడేలా చూడాలి



**దర్శి (ప్రశ్న న్యూస్)** చనిపోయిన కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించే పేరుతో జగన్ ఆడిన నాటకం, పోలీస్ వ్యవస్థపై చేసిన వ్యాఖ్యలు ఆయనలోని ఆధిపత్య భావజాలానికి, అహంకారానికి నిదర్శనాలనే చెప్పాలి అని అన్నారు. కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించడానికి వెళ్లిన వ్యక్తి, కుటుంబసభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పి, స్థానిక నాయకుల సమస్యలు విని వారిలో భరోసా నింపాలి. రాప్తాడు నియోజకవర్గంలోని రామగిరి మండలం, పాపిరెడ్డిపల్లెలో జగన్ చేసిన వీరంగం యాక్షన్ సినిమా క్లైమాక్స్ ను తలదన్నిందనే చెప్పాలి. పేరుకే పరామర్శ తప్ప జగన్ ప్రదర్శించినవన్నీ ఫ్యాక్షనిస్ట్ పోకడలే. పోలీసుల బట్టలు ఊడదీయిస్తానన్న జగన్ వ్యాఖ్యలు, ప్రజాస్వామ్యంలో ప్రజల రక్షణబాధ్యతల్లో తలమునకలైన పోలీస్ వ్యవస్థకే మాయని మచ్చగా నిలిచాయి. మహిళా పోలీస్ అధికారులు ఆ జిల్లాలో విధి నిర్వహణలో ఉన్నారని తెలిసీ జగన్ అలా వ్యాఖ్యానించడం సిగ్గుచేటు. పోలీసులు సరిగా పనిచేయకపోతే జగన్ రాప్తాడులో స్వేచ్ఛగా పర్యటించి, యధేచ్ఛగా నోరు పారేసుకోగలిగేవాడా తన పర్యటనలో భాగంగా హెలిప్యాడ్ వద్ద, పాపిరెడ్డి పల్లె చుట్టూ రక్షణగా నిలిచిన వందలమంది పోలీసులు జగన్ కు కనిపించలేదా పోలీస్ వ్యవస్థ జగన్ తీరుని ఏమాత్రం ఉపేక్షించకూడదు. తమపై చేసిన వ్యాఖ్యలకు బేషరతుగా జగన్ క్షమాపణ చెప్పేవరకు రాష్ట్ర పోలీస్ వ్యవస్థ పోరాడాలి. ఆయన తన తప్పు తెలుసుకునేలా చేసి, పోలీసుల పవర్ ఏంటో తెలియచేయాలి. అప్పుడే మరోసారి వైసీపీ అధినేత ఒళ్లుతెలియకుండా వ్యవహరించడు. వైసీపీ ప్రభుత్వంలో చంద్రబాబు పోలీసుల్ని డ్యూటీ సక్రమంగా చేయమంటే, తమను ఏదో అన్నారని గొంతుచించుకున్న పోలీస్ అధికారుల సంఘం తక్షణమే జగన్ వ్యాఖ్యలపై న్యాయస్థానాల్ని ఆశ్రయించాలి. ఖాకీలను తూలనాడినితే తలెత్తే పర్యవసానాలు, పరిణామాలు తెలిసొచ్చేలా కఠిన శిక్ష పడేలా చూడాలి. సాటి మహిళా పోలీస్ సిబ్బందిని దూషించిన వ్యక్తికి ఇప్పుడు బుద్ధిచెప్పకపోతే, అతన్ని ఆదర్శంగా తీసుకొని మునుముందు వైసీపీ శ్రేణులు రెట్టింపు మదంతో రెచ్చిపోతారనే వాస్తవాన్ని పోలీస్ ఉన్నతాధికారులు గ్రహించాలి. " అని దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ఒక ప్రకటనలో తెలిపారు.

# పద్మశాలి టౌన్ షిప్‌లో అక్రమ నిర్మాణాల జోరు

- సహకరిస్తున్న సిబ్బంది అధికారులు
- భారీగా వసూలుకు పాల్పడుతున్న వైనం
- రాజకీయ నాయకుల పేరుతో వసూల్ దందా చేస్తుంది ఎవరు
- నోటీసులు ఇవ్వరు కూల్చివేతరు చేయరు అంతా మామూళ్ల మాయనా.?













**కాప్రా(ప్రశ్న న్యూస్)** జిహెచ్ఎంసి పరిధిలో సిబ్బంది నుండి టౌన్ ప్లానింగ్ ఏసీపీ స్థాయి వరకు అవినీతికి పాల్పడి పూర్తిగా అక్రమ నిర్మాణాలకు సహకరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇక్కడ అధికారులకు లక్షలలో వసూళ్లు జరుగుతున్నాయి అన్న ఆరోపణలు ఉన్నాయి. దీనిపై ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ స్పందించకపోవడం పలు అనుమానాలకు తాడిస్తోంది.

కాప్రా సర్కిల్ పరిధిలోని పద్మశాలి టౌన్ షిప్ లో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్న అధికారులు పట్టించుకోవటం లేదని విమర్శలు వెల్లివెత్తుతున్నాయి. ఇక్కడ చేపడుతున్న అక్రమ నిర్మాణాలు జిహెచ్ఎంసి అధికారులకు, ఓ ప్రజా ప్రతినిధి అనుచరుల అక్రమ సంపాదనకు కేంద్ర బిందువుగా మారిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. తీసుకున్న ఇండ్ల నిర్మాణాల అనుమతులకు విరుద్ధంగా బహుళ అంతస్తుల భవనాలు, వాణిజ్య సముదాయాలను నిర్మిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు కేవలం ఒక నోటీసు జారీ చేసి కూల్చివేతలు చేయకుండా మామూలు తీసుకొని వదిలేసారని స్థానికులు మండిపడుతున్నారు. ఇక్కడ అనుమతులు ఒకలా, నిర్మాణాలు మరొలా జరుగుతుండడంతో మున్సిపల్ ఆదాయానికి భారీగా గండి పడుతోంది. అయితే మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు ఇక్కడి నిర్మాణాలపై చర్యలు చేపట్టేందుకు ముందుకు రావటం లేదు ఎందుకంటే ఓ ప్రజాప్రతినిధి అనుచరులే అక్రమ నిర్మాణాలకు అండగా నిలుస్తూ ఓ రేటు ఫిక్స్ చేసుకొని చక్రం తిప్పుతున్నట్లు సమాచారం. మామూలు తీసుకొని అధికారులు సైతం ఇక్కడి నిర్మాణాలను చూసి చూడనట్లు వ్యవహరించడం పలుఅనుమానాలకు తావిస్తోంది. మున్సిపల్ సిబ్బందే అక్రమ నిర్మాణాన్ని అడ్డుకుని సెంట్రింగ్ బాక్సులను తొలగించినా యథేచ్చగా నిర్మాణాలు పూర్తి చేసుకుంటున్నారంటే అక్రమ నిర్మాణాల జోరు ఏమేరకు కొనసాగుతుందో అవగతమైతోంది. అక్రమ నిర్మాణాలకు అన్ని తానై అండగా ఉంటూ ఓ చోట నాయకులు లక్షల్లో నే దండుకుంటున్నారని అయన చెప్పిందే రేటు... లేదంటే వేటు తప్పదని చెప్పడంతో సదరు నిర్మాణాదారులు లక్షల్లో ముడుపులను చెల్లిస్తున్నారనే గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇక్కడి కాలనీలో వెలిసిన నిర్మాణాలు అనుమతులకు విరుద్ధం గా నిర్మించిన భవనాలే అధికంగా ఉండటం గమనార్హం. జిప్లస్ టు అనుమతులు తీసుకొని ఆదనంగా అదనపు అంతస్తులతో పాటు పెంట్ హౌస్ నిర్మాణాలను చేపట్టడం ఇక్కడ సర్వసాధారణంగా మారింది. గ్రౌండ్, మొదటి అంతస్తులను పూర్తిగా వాణిజ్య సము దాలకు, షెట్టర్లను నిర్మిస్తున్నారు. ఇంటి యజమానులు కేవలం జి ప్లస్ టు అనుమతులే తీసుకొని భారీగా అదనపు అంతస్తుల నిర్మాణాలు జరుపుతుండటంతో మున్సిపల్ ఆదాయానికి భారీగా గండి పడుతోంది కానీ టౌన్ ప్లానింగ్ అధికారుల జేబులు నిండుతున్నాయని స్థానికులు మండిపడుతున్నారు. జీహె చ్ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది తమదైన శైలిలో ఇంటి యజమాలను నుంచి అందిన కాడికి దండుకుంటూ అక్రమ నిర్మాణాలను ప్రొత్సహిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. చైన్ మెన్ నుంచి టౌన్ ప్లానింగ్ సిటీ ప్లానర్ వరకు అంతా లంచాలలో మునిగితేలుతున్నారనే విమర్శలు లేకపోలేదు. ఈ క్రమంలోనే స్థానిక టౌన్లోనింగ్ అధికారుల అవినీతికి అడ్డుకట్ట వేసేందుకు ఎల్బీనగర్ జోనల్ కమిషనర్, జిహెచ్ఎంసి కమిషనర్ స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# టార్గెట్‌కు దగ్గరగా పవన్.?

## - రీచ్ కావడానికి మాత్రం కొంత సమయం?

**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ముఖ్యమంత్రి అయ్యేందుకు బాటలు మెరుగుపర్చుకుంటున్నారు. అన్ని సామాజికవర్గాలను కలుపుకుని వెళుతూ తన లక్ష్యాన్ని ఆయన నిర్దేశించుకున్నట్లే కనపడుతుంది. తనకు ఇంతటి విజయాన్ని అందించిన కాపు సామాజికవర్గంతో పాటు అభిమానుల ఆశలు నీరుగార్చకుండా కొంత ఆలస్యమయినా అనుకున్న టార్గెట్ ను రీచ్ అవ్వడానికి ఒక మార్గాన్ని రూపొందించుకుంటున్నారన్న విశ్లేషణలు వినపడుతున్నాయి. ఇటు కాపు సామాజికవర్గం, అటు కమ్మ సామాజికవర్గంతో పాటు బీసీ ఓటర్లతో పాటు అన్ని వర్గాలను తనకు అనుకూలంగా మలచుకునే ప్రయత్నాలు పవన్ కల్యాణ్ చేస్తున్నట్లే కనిపిస్తుంది.

### కేంద్ర సహకారంతో..

ఒకవైపు కేంద్ర ప్రభుత్వం నుంచి ఫుల్లు సపోర్టు పవన్ కల్యాణ్ కు ఉంది. మోదీ నుంచి కింది స్థాయి నేతల వరకూ పవన్ కల్యాణ్ ను అభిమానిస్తున్నారు. పవన్ కల్యాణ్ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడానికి తక్కువ సార్లు ఢిల్లీకి వెళుతూ వారితో సత్సంబంధాలను ఎప్పటికప్పుడు మెరుగుపర్చుకుంటూ ఫ్యూచర్ లో తనకు అండగా నిలబడేందుకు అన్ని రకాలుగా ఒక్కొక్క మెట్టును పేర్చుకుపోతున్నారు. బీజేపీ కూడా పవన్ కల్యాణ్ ను ముఖ్యమంత్రిగా చూడాలని గట్టిగా అనుకుంటుందన్న వార్తలు వస్తున్నాయి. అయితే చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కాదు. ఇప్పుడు కాకుండా అవసరమైన సమయంలో పవన్ ను సీఎం పదవి ఎక్కించాలన్న ఉద్దేశ్యంతో కమలనాధులున్నారు.

### సనాతన ధర్మం పేరిట..

పవన్ కల్యాణ్ కూడా నిదానంగా మెట్లను పేర్చుకుపోతున్నారు. పవన్ కల్యాణ్ ఇప్పుడు అందరి మనిషిలా కనిపిస్తున్నారు. ఇటు తెలుగుదేశం పార్టీ క్యాడర్ తో పాటు మిగిలిన సామాజికవర్గాలను కూడా ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. పవన్ కల్యాణ్ ఫ్యూచర్ సీఎంగా అడుగులు వేస్తున్నారనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఒకవైపు హిందుత్వాన్ని భుజానకెత్తుకున్నారు. సనాతన ధర్మం పేరుతో పవన్ కల్యాణ్ అటు బీజేపీ మనసును దోచుకోవడమే కాకుండా ఇటు హిందుత్వ నినాదాన్ని అందుకుని తనకంటూ ఒక ప్రత్యేక ఓటు బ్యాంకును ఏర్పాటు చేసుకునే ప్రయత్నంలో ఉన్నారు. ప్రస్తుతం ఉప ముఖ్యమంత్రి పదవితో సరిపెట్టుకున్నా ఆయన గోల్ మాత్రం ముఖ్యమంత్రి పదవి అనేలా వ్యవహార శైలి కనిపిస్తుంది. తాజాగా భద్రాచలం రామయ్య కల్యాణానికి హాజరు కావడం కూడా అందులో భాగమేనంటున్నారు.

### కమ్మ సామాజికవర్గం కూడా..

కమ్మ సామాజికవర్గం కూడా చంద్రబాబు, లోకేశ్ తర్వాత పవన్ కల్యాణ్ ను మాత్రమే ముఖ్యమంత్రిగా కోరుకుంటారు. జగన్ ను ఎట్టిపరిస్థితుల్లో వారు అంగీకరించే పరిస్థితి ఉండదు. ఆర్థికంగా,



సామాజికపరంగా, ఎన్ఆర్ఐల నుంచి పారిశ్రామికవేత్తలు, సినీ పెద్దల వరకూ చంద్రబాబు, లోకేశ్ తర్వాత పవన్ కల్యాణ్ కు ముఖ్యమంత్రి పదవి రావాలని కోరుకుంటారు. ఇక ఇటు కాపు సామాజికవర్గం, అటు అభిమానుల బలమైన కోరిక పవన్ సీఎం కావడమే. ఈ నేపథ్యంలోనే పవన్ కల్యాణ్ ఆచితూచి అడుగులు వేస్తున్నారు. గిరిజనులు, దళితులు, బలహీనవర్గాల ప్రతినిధిగా పవన్ కల్యాణ్ తనను తాను మలచుకుంటూ పోతున్నారు. అయితే సుదీర్ఘ కాలం పాటు వేచి చూసైనా పవన్ కల్యాణ్ తన గోల్ ను చేరే అవకాశాలు మాత్రం లేకపోలేదు.

# ఎమ్మార్వో అవినీతి ఆపండి మహాప్రభో..

- లంచాల పరమ అవధిగా సికింద్రాబాద్ రెవెన్యూ మండల్ ఎమ్మార్వో పాండు నాయక్ వ్యవహారం
- క్యాస్ట్, రెసిడెన్షియల్, ఇన్కమ్ సర్టిఫికెట్లలో అవినీతి తందా
- అక్రమ బోర్లు వేయించడంలో ఆయనకు ఆయనే సాటి
- ప్రభుత్వ నియమ నిబంధనలు ఆయనకు వర్తించవు
- సికింద్రాబాద్ ఎమ్మార్వో పై కలెక్టర్కు ఫిర్యాదు చేసిన బాధితులు



**సికింద్రాబాద్ (ప్రశ్న న్యూస్)** సికింద్రాబాద్ మండల్ ఎమ్మార్వో ప్రభుత్వ నియమ నిబంధనలను తుంగలో తొక్కుతూ ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నారని స్థానికులు హైదరాబాద్ జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. తన పరిధిలో ఉన్న ప్రభుత్వ స్థానాలను లీజ్ ల్యాండ్ భూములను రక్షించక పోవడంతో పాటు కబ్జా చేస్తున్న వారికి సహకరిస్తున్నారని అదే విధంగా వాల్టా చట్టాన్ని తుంగలో తొక్కి అక్రమ బోర్లు వేసుకోవడానికి భారీగా లంచాలు తీసుకొని మౌనంగా ఉంటున్నారని స్థానికులు మండిపడుతున్నారు. తహసిల్దార్ పాండు నాయక్ గతంలో కూడా అనేక అవినీతి అక్రమాలు చేసి కోట్లకు పడగలెత్తారని ఏసీబీ అధికారులు ఒకసారి పూర్తిస్థాయిలో దాడులు నిర్వహిస్తే కోట్లకు పడగనిత్తిన సికింద్రాబాద్ తహసిల్దార్ పాండు నాయక్ అక్రమ సంపాదన బయటపడుతుందని పేర్కొన్నారు. ఇదే కాకుండా విద్యార్థులకు యువతకు జారీ చేయవలసిన సర్టిఫికెట్ల జారీలో కూడా లంచాలు తీసుకుని ఎమ్మార్వో, సిబ్బంది ఇస్తున్నారని విద్యార్థులను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. ఇలాంటి అవినీతి అధికారులపై వెంటనే శాఖపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు ఏసీబీ విచారణ చేపించాలని బాధితులు హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ను కోరుతున్నారు.

# తిరుపతి-కాట్పాడి రైలు మార్గం డబ్లింగ్‌కు కేంద్రం గ్రీన్ సిగ్నల్

- రూ. 1,332 కోట్ల నిధులు మంజూరు
- ఏపీ, తమిళనాడు మధ్య రద్దీని తగ్గిస్తుందన్న మోదీ
- వ్యవసాయ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తుందన్న చంద్రబాబు



**అమరావతి (ప్రశ్న న్యూస్)** తిరుపతి-పాకాల-కాట్పాడి రైలు మార్గాన్ని డబ్లింగ్ చేసేందుకు కేంద్రం పచ్చజెండా ఊపింది. ఈ మేరకు ప్రధాని నరేంద్ర మోదీ సోషల్ మీడియాలో స్పందించారు. కేంద్ర మంత్రివర్గం తిరుపతి-పాకాల-కాట్పాడి రైల్వే మార్గాన్ని డబ్లింగ్ చేసేందుకు ఆమోదం తెలిపిందని వెల్లడించారు. ఈ నిర్ణయం ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల మధ్య రద్దీని తగ్గించడంతోపాటు, యాత్రికులు, పర్యాటకులకు రైలు కనెక్టివిటీని మెరుగుపరుస్తుందని మోదీ వివరించారు. అంతేకాకుండా సరుకు రవాణా సామర్థ్యాన్ని కూడా పెంచుతుందని, ఈ ప్రాజెక్టు పూర్తయితే ఈ ప్రాంతంలో రైల్వే సదుపాయాలు మరింత మెరుగుపడతాయని పేర్కొన్నారు. ప్రధాని మోదీ ట్వీట్ పై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించారు."తిరుపతి-కాట్పాడి రైల్వే లైన్ డబ్లింగ్ ప్రాజెక్టుకు రూ. 1,332 కోట్లు మంజూరు చేసినందుకు ఆంధ్రప్రదేశ్ ప్రజల తరపున, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి, రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌కు, కేంద్ర మంత్రివర్గానికి హృదయపూర్వక ధన్యవాదాలు. ఈ ప్రాజెక్టుతో తిరుపతి బాలాజీ ఆలయం, శ్రీకాళహస్తి శివాలయం , చంద్రగిరి కోట వంటి పవిత్ర స్థలాలను అనుసంధానం చేసేందుకు వీలవుతుంది. అంతేకాకుండా, ఇది వేలూరు, తిరుపతి వంటి విద్యా, వైద్య కేంద్రాలకు రాకపోకలను సులభతరం చేస్తుంది. ఇది వ్యవసాయ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తుంది. ఆంధ్రప్రదేశ్‌లో ఎలక్ట్రానిక్స్, సిమెంట్, ఉక్కు పరిశ్రమల వృద్ధిని వేగవంతం చేస్తుంది. చిత్తూరు, తిరుపతి జిల్లాలకు, ఈ లైన్ కనెక్టివిటీ, అభివృద్ధి యొక్క కొత్త శకానికి నాంది పలుకుతుంది" అని చంద్రబాబు పేర్కొన్నారు.

# రోనాల్డ్‌రాస్‌కు క్యాట్‌లో ఊరట

- తెలంగాణలోనే కొనసాగేలా ఉత్తర్వులు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** సీనియర్ ఐఏఎస్ అధికారి రొనాల్డ్ రాస్‌కు సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రైబ్యునల్ (క్యాట్)లో ఊరట లభించింది. ఆయన తెలంగాణ రాష్ట్రంలోనే కొనసాగేలా క్యాట్ ఉత్తర్వులు జారీ చేసింది. విభజన సమయంలో రొనాల్డ్ రాస్‌ను డీవోపీటీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేటాయించింది. క్యాట్‌ను ఆశ్రయించి దాదాపు పదేళ్ల పాటు తెలంగాణలోనే విధులు నిర్వర్తించారు. అయితే, గత ఏడాది డీవోపీటీ తిరిగి కొంతమంది ఐఏఎస్‌లను ఏపీకి కేటాయించింది. డీవోపీటీ ఆదేశాల మేరకు రొనాల్డ్ రాస్ గత ఏడాది ఆంధ్రప్రదేశ్‌లో రిపోర్టు చేశారు. అయితే, తనను తెలంగాణలోనే కొనసాగించాలంటూ ఆయన మరోసారి క్యాట్‌ను ఆశ్రయించారు. ఈ పిటిషన్‌ను విచారించిన క్యాట్ తెలంగాణలో కొనసాగేలా ఉత్తర్వులు జారీ చేసింది.

### క్యాట్‌లో ఏఐఎస్ అధికారి శివశంకర్ కంటెంప్ట్ పిటిషన్

క్యాట్ ఆదేశాలను డీవోపీటీ అమలు చేయడం లేదంటూ ఐఏఎస్ అధికారి శివశంకర్ క్యాట్‌లో పిటిషన్ దాఖలు చేశారు. శివశంకర్‌ను ఏపీకి కేటాయించాలని, నాలుగు వారాల్లో ఉత్తర్వులు జారీ చేయాలని డీవోపీటీని క్యాట్ ఆదేశించింది. డీవోపీటీ ఉత్తర్వులు ఇవ్వకపోవడంతో ఆయన మరోసారి క్యాట్‌ను ఆశ్రయించారు. డీవోపీటీ గడువు కోరడంతో నాలుగు వారాల్లో ఉత్తర్వులు ఇవ్వాలని మరోసారి క్యాట్ ఆదేశించింది.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588